# తొలివార్త

తెలుగు దిన పత్రిక

RNI : TGTEL/25/A0357

ప్రజా గళం మా కలం.....

www.tolivaartha.com

www.epaper.tolivaartha.com






ప్రచురణ : రంగారెడ్డి ఎడిటర్ : లింగాల నరేందర్ గౌడ్ సంపుటి : 02 సంచిక : 155 శనివారం 10 - 10 - 2026 వెల : 4/- పేజిలు : 08

Published From : Rangareddy , Circulated at : Hyderabad, Medchal, Malkajgiri, Suryapet, Nalgonda, Jangaon Khammam, Mahaboobnagar, Narayanpet, Warangal , Mancherial


### జీఓ 59 పెండింగ్ దరఖాస్తులకు

# నెలలోగా పరిష్కారం

- రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- 500 గజాలలోపు జీవో 59 పెండింగ్ దరఖాస్తులకు నెలలో పరిష్కారం చూపిస్తామని మంత్రి పొంగులేటి తెలిపారు
- ఇందుల్లో అక్రమాలకు తావులేదన్నారు
- సీఎం రేవంత్ రెడ్డి హామీ అమలులో భాగంగా ఈ నిర్ణయమని వెల్లడి
- దరఖాస్తుల పరిశీలనకు ఆదేశాలు జారీ చేశామన్న మంత్రి



**తొలివార్త, హైదరాబాద్, అక్టోబర్ 09 :**
తెలంగాణలో జీఓ 59 కింద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల పరిష్కారంపై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 500 చదరపు గజాల లోపు ఉన్న ప్లాట్లకు సంబంధించిన దరఖాస్తులను నెల రోజుల్లోగా పరిష్కరిస్తామని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన 22-ఏ సమస్యల పరిష్కార హామీ అమలులో ఇది మరో కీలక ముందడుగు అని అన్నారు. ఈ మేరకు పెండింగ్ దరఖాస్తులను పరిశీలించాలని ఆదేశిస్తూ ప్రభుత్వం మెమో నెం. 48030 జారీ చేసిందని మంత్రి వివరించారు. "జీఓ 59 అమలులో ఎలాంటి అక్రమాలకు తావులేదు. నిబంధనల ప్రకారమే నిర్ణయాలు ఉంటాయి" అని ఆయన హామీ ఇచ్చారు. గతంలో జారీ చేసిన కన్వేయన్స్ డీడ్‌లపై కూడా సమగ్ర సమీక్ష నిర్వహిస్తామని పొంగులేటి వెల్లడించారు. సీఎం హామీ ఇచ్చిన 24 గంటల్లోనే 22-ఏ సమస్యలపై ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేశామని... 10 నుంచి 12 రకాల సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన అన్నారు. జీఓ 118, జీఓ 76లకు అనుగుణంగా స్పష్టమైన మెమోలు జారీ చేసినట్లు తెలిపారు. - మిగతా 2 లో

### ఫలితాలు వచ్చినప్పుడే

# ప్రజాస్వామ్యం ఉన్నట్టా?




- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి
- ప్రజా తీర్పును గౌరవించడం కాంగ్రెస్‌కు అలవాటు లేదన్న కిషన్ రెడ్డి
- రాహుల్ గాంధీ తీరులో ప్రమాదకర ధోరణులు కనిపిస్తున్నాయని విమర్శ
- ఫలితాలు వ్యతిరేకిస్తే రాజ్యాంగ సంస్థలపై కాంగ్రెస్ విష ప్రచారం చేస్తుందని మండిపాటు



### అర్ధరాత్రి బర్త్‌డే వేడుకలా? జాగ్రత్త..

# సీపీ సజ్జనార్ హెచ్చరిక!

- ట్యాంక్‌బండ్, చెరువులు, పార్కుల వద్ద కేక్ కటింగ్‌లు చేయొద్దని సూచన
- హైదరాబాద్ సీపీ సజ్జనర్ రిక్వెస్ట్
- ట్యాంక్‌బండ్ ప్రమాదంలో చిన్నారి, ఆమె బంధువు మృతి
- రోడ్లపై వేగంగా వెళ్లే వాహనాలతో ప్రమాదం పొంచి ఉందని హెచ్చరిక
- ట్యాంక్‌బండ్‌పై వేడుకలు నిషేధం

– చినట్లు తెలిపిన పోలీస్ కమిషనర్

**తొలివార్త, హైదరాబాద్, అక్టోబర్ 09 :**
ట్యాంక్‌బండ్‌పై బర్త్‌డే సెలబ్రేషన్స్, కేక్ కటింగ్స్ వద్దని హైదరాబాద్ సీపీ సజ్జనర్ ప్రజలకు సూచించారు. అర్ధరాత్రి రోడ్ల - మిగతా 2 లో

# నోయిడా విమానాశ్రయానికి మోదీ పేరు



- యోగి సర్కారు కీలక నిర్ణయం!
- పేరుమార్పు తీర్మానానికి యోగి మంత్రివర్గం ఆమోదం
- మోదీ 25 ఏళ్ల ప్రజా జీవితం పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్ణయం
- మోదీకి రాష్ట్రంతో ప్రత్యేక అనుబంధం ఉందన్న యోగి
- విమానాశ్రయం తొలి దశను మార్చిలో ప్రారంభించిన ప్రధాని మోదీ
- తొలి దశలో ఏడాదికి 1.2 కోట్ల మంది ప్రయాణికులకు సేవలు

**తొలివార్త,ఢిల్లీ, అక్టోబర్ 09 :**
ఉత్తర్‌ప్రదేశ్‌లోని నోయిడాలో ఉన్న జెవార్ అంతర్జాతీయ విమానాశ్రయం పేరును మార్చాలని యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం నిర్ణయించింది. ఇకపై ఈ విమానాశ్రయాన్ని 'నరేంద్ర మోదీ అంతర్జాతీయ విమానాశ్రయం'గా పిలవనున్నారు. ప్రధాని మోదీ ప్రజా సేవలో 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ముఖ్యమంత్రి - మిగతా 2 లో




# భద్రతా వలయంలో ఢిల్లీ!

- అన్ని అపాయింట్‌మెంట్లు రద్దు చేసుకున్న అమిత్ షా..
- సీఈసీకి వ్యతిరేకంగా ప్రతిపక్షాల భారీ నిరసనలకు పిలుపు
- ఢిల్లీలో 20 వేల మంది బలగాలతో కఠిన భద్రతా ఏర్పాట్లు
- 57 మెట్రో స్టేషన్ల మూసివేయాలన్న పోలీసులు.. పలు రైళ్ల సర్వీసులు రద్దు
- జంతర్ మంతర్ వద్ద నిరసనకు పోలీసుల అనుమతి నిరాకరణ
- పరిస్థితిపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఉన్నతస్థాయి సమీక్షలు

# నవీ పిళ్లేకు నోబెల్ శాంతి పురస్కారం

- అంతర్జాతీయ న్యాయం కోసం అలుపెరుగని పోరాటం
- 2026 సంవత్సరానికి నోబెల్ శాంతి పురస్కారం నవీ పిళ్లేకు ప్రకటన
- భారత సంతతికి చెందిన దక్షిణాఫ్రికా న్యాయ నిపుణురాలు నవీ పిళ్లే
- యుద్ధ నేరాలు, మానవ హక్కుల ఉల్లంఘనలపై పోరాటానికి గుర్తింపు
- రువాండా, అంతర్జాతీయ న్యాయస్థానాల్లో న్యాయమూర్తిగా కీలక పాత్ర
- అంతర్జాతీయ న్యాయ వ్యవస్థ ప్రాముఖ్యతను చాటిన నోబెల్ కమిటీ

**తొలివార్త,ఢిల్లీ, అక్టోబర్ 09 :**
అంతర్జాతీయ న్యాయం, మానవ హక్కుల కోసం దశాబ్దాలుగా అలుపెరుగని పోరాటం చేస్తున్న భారత సంతతి న్యాయమూర్తి నవనీతం 'నవీ' పిళ్లేను 2026 సంవత్సరానికి గాను అత్యంత ప్రతిష్ఠాత్మక నోబెల్ శాంతి పురస్కారం వరించింది. యుద్ధ నేరాలు, మానవత్వానికి వ్యతిరేక నేరాలు, జాతి నిర్మూలన వంటి తీవ్రమైన అంశాలపై నేరస్థులను చట్టం ముందు నిలబెట్టేందుకు ఆమె చేసిన విశేష కృషికి గుర్తింపుగా నార్వేజియన్ నోబెల్ కమిటీ శుక్రవారం ఈ ప్రకటన చేసింది. అసాధారణమైన ధైర్యం, - మిగతా 2 లో



### విజయవాడకు విచ్చేస్తున్న

# రాష్ట్రపతి ద్రౌపది ముర్ము




- దసరా ఉత్సవాల్లో భాగంగా ఇంద్రకీలాద్రికి రానున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- అక్టోబర్ 16న అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించనున్న సీఎం చంద్రబాబు
- పది రోజుల పాటు రూ.100, రూ.300, రూ.500 దర్శన టికెట్లు రద్దు

### బీసీలకు 34 శాతం కంటే

# ఎక్కువ సీట్లు ఇస్తాం

- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- నేను హామీ ఇస్తున్నానన్న ముఖ్యమంత్రి చంద్రబాబు
- గత 45 ఏళ్లుగా టీడీపీకు బీసీలు వెన్నెముకగా ఉన్నారని సీఎం చంద్రబాబు అన్నారు
- స్థానిక ఎన్నికల్లో తప్పకుండా 34 శాతం కంటే ఎక్కువ సీట్లు పార్టీ పరంగా ఇస్తామని స్పష్టం చేశారు
- ప్రకాశం జిల్లాలో 'మీ భూమి-మీహక్కు' గ్రామ సభలో పాల్గొన్న సీఎం చంద్రబాబు



**తొలివార్త,అమరావతి, అక్టోబర్ 09 :**
వచ్చే మార్చిలోగా రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ పూర్తిచేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా పంపిణీ పూర్తిచేస్తామన్న సీఎం భవిష్యత్తులోనూ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చేస్తున్నామని చెప్పారు. ప్రకాశం జిల్లా నర్సింగోలులో 'మీ భూమి-మీహక్కు' గ్రామ సభలో చంద్రబాబు పాల్గొన్నారు. ఓ మహిళకు పట్టాదారు పాసుపుస్తకాన్ని నేరుగా అందించారు. పాలేరు నదిపై వంతెన నిర్మాణంతోపాటు రిజర్వాయర్ స్పిల్ వే, ప్రధాన తూములు నిర్మాణానికి సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, గత 45 ఏళ్లుగా టీడీపీకి బీసీలు వెన్నెముకగా ఉన్నారని వారికి అండగా నిలవడం తన కర్తవ్యమని అన్నారు. వెనుకబడిన వర్గాలను పైకి తీసుకురావడానికి అనేక మార్పులు తీసుకొచ్చామని చెప్పారు. బీసీలంటే వైఎస్సార్సీపీకి గిట్టదని విమర్శించారు. "స్థానిక సంస్థల్లో బీసీలకు ఎన్టీఆర్ 24 శాతం రిజర్వేషన్లు కల్పించారు. దాన్ని నేను 34 శాతానికి పెంచా. గత ప్రభుత్వం మళ్లీ 24 శాతానికి తగ్గించింది. దీంతో 16,800 మందికి స్థానిక ఎన్నికల్లో నాయకత్వం కోల్పోయే పరిస్థితి వచ్చింది. వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్లు పెంచుతామన్నాం, ప్రయత్నించాం. 50 శాతానికంటే రిజర్వేషన్లు పెరుగుతున్నాయంటూ గొడ్డలిపార్టీ కోర్టుకెక్కింది. మేం ఒక కమిషన్‌ను నియమించి నివేదిక - మిగతా 2 లో



### బీసీలకు 34 శాతం

# రిజర్వేషన్లు నో

- ఏపీ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులోనూ అడ్డంకులు!
- బీసీలకు 34 శాతం రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు నిరాకరణ
- ప్రభుత్వ పిటిషన్‌ను డిస్మిస్ చేసిన సుప్రీంకోర్టు
- హైకోర్టు తీర్పును సమర్థించిన అత్యున్నత న్యాయస్థానం
- 34 శాతం రిజర్వేషన్లకు ఆగస్టులో ప్రభుత్వం ఉత్తర్వుల జారీ
- స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లపై ఉత్కంఠ

**తొలివార్త,అమరావతి, అక్టోబర్ 09 :**
ఆంధ్రప్రదేశ్‌లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న రాష్ట్ర ప్రభుత్వ ప్రయత్నానికి సుప్రీంకోర్టులోనూ అడ్డంకులు ఎదురయ్యాయి. ఈ అంశంపై ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను కోర్టు డిస్మిస్ చేసింది. దీంతో బీసీ రిజర్వేషన్లను పెంచుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి న్యాయపరమైన అడ్డంకులు కొనసాగుతున్నాయి. గతంలో ఇదే అంశంపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు సమర్థించింది. సుప్రీంకోర్టు తాజా నిర్ణయంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు - మిగతా 2 లో

### ఆంధ్రప్రదేశ్‌కు రూ. 20 లక్షల

# కోట్ల పెట్టుబడులే లక్ష్యం



- రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్
- పారిశ్రామికవేత్తల్లో భరోసా నింపుతున్నామన్న నాదెండ్ల
- పారిశ్రామిక ప్రగతితో యువతకు భారీగా ఉద్యోగాలు కల్పిస్తామని హామీ
- వచ్చే ఎన్నికల్లో వైసీపీకి 11 సీట్లు కూడా దక్కవని వ్యాఖ్య

**తొలివార్త,అమరావతి, అక్టోబర్ 09 :**
ఆంధ్రప్రదేశ్‌కు రూ. 20 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా టీడీపీ-జనసేన కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. పారిశ్రామిక రంగానికి పెద్దపీట వేస్తూ, యువతకు భారీ స్థాయిలో ఉపాధి అవకాశాలు కల్పించడమే - మిగతా 2 లో

తొలివార్త



# సంపాదకీయం

## సాధించిందేమిటి?



ఇరాక్‌పై అమెరికా దాడికి ఇరవై మూడేళ్ల తరువాత, ఇటీవలే చివరి విడత అమెరికన్ సైనికులు కూడా అక్కడినుండి తరలిపోయారు. వాషింగ్టన్ దీనిని తన సైనిక మిషన్ ముగింపు అన్నది. పూర్తి సార్వభౌమాధికారం దిశగా మరో అడుగు అన్నది ఇరాక్. సద్దాం హుస్సేన్ వద్ద సామూహిక మారణాయుధాలున్నాయన్న ఆరోపణతో ఈ దురాక్రమణ జరిగింది కనుక అవి మరి అమెరికాకు దొరికినట్టేనా? తన లక్ష్యం పరిపూర్ణమై అది దేశాన్ని విడిచిపోతోందా? పచ్చి అబద్ధాలతో ఒక దేశాన్ని దురాక్రమించి, దానిని సర్వనాశనం చేసి, మరింత ప్రమాదకరమైన పరిస్థితుల్లోకి నెట్టి, గాలికొదిలేయడం అమెరికాకు కొత్తేమీ కాదు. అఫ్ఘానిస్తాన్‌ను చేజేతులా తాలిబాన్‌కు అప్పగించిన అమెరికా ఇప్పుడు ఇరాక్‌లోనూ అదే చేస్తోంది. తాత్కాలికంగా వెళ్ళినవాళ్ళం అక్కడ ఎలా ఉండిపోతామని ప్రశ్నిస్తూ, మిషన్ పూర్తయిందన్నారు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్. సద్దాం హుస్సేన్ పాలనను కూల్చివేయడం, ఆయన ప్రాణం తీయాలన్న కసి నెరవేరడమే ఆ మిషన్. కానీ, అమెరికా ప్రవేశం ఇరాక్ సర్వవ్యవస్థలను నాశనం చేసి, మతవిభేదాలను పెంచి, అంతర్గత యుద్ధాలకు దారితీసింది. ఇస్లామిక్ స్టేట్ వంటి ఉగ్రసంస్థల పుట్టుకకు కారణమైంది. లక్షలాది ఇరాకీల మరణంతోపాటు, ఇరాక్ తీవ్రంగా పతనమైంది. పదిహేనేళ్ళక్రితం అమెరికా ఇరాక్‌ను వదిలిపెట్టగానే, ఇస్లామిక్ స్టేట్ మోసుల్ నగరాన్ని ఆక్రమించి, రాజ్యాన్ని ప్రకటించుకోవడంతో మూడేళ్ళలోనే అమెరికా మళ్లీ యుద్ధరంగంలోకి ప్రవేశించాల్సి వచ్చింది. అమెరికా నేతృత్వంలోని కూటమి దెబ్బకు ఇస్లామిక్ స్టేట్ తన భూభాగాన్ని కోల్పోయినప్పటికీ, ఇరాక్‌లోని ఉగ్రవాద నెట్‌వర్క్‌లు, సాయుధ గ్రూపులు, ప్రాంతీయ వైరాలు, పెత్తనాలు నాశనం కాలేదు. ఇప్పుడు అమెరికా తన కాలు పూర్తిగా వెనక్కు తీసేసుకున్న నేపథ్యంలో, ఇరాక్ ప్రభుత్వం తన సొంత బలంతో ఈ సాయుధ గ్రూపులతో పోరాడగలదా? ఇస్లామిక్ స్టేట్ మళ్లీ బలపడి తలెగరేస్తే అది తట్టుకోగలదా? భవిష్యత్తు భద్రంగా ఉంటుందన్న నమ్మకం ఏ మాత్రం లేని ఈ స్థితిలో, అమెరికా సైన్యం వెళ్ళిపోవడంతో పూర్తి సార్వభౌమాధికారం దక్కిందన్న ఇరాక్ వ్యాఖ్యలు అర్థంలేనివి. ఒక పరిమిత సైనికవిజయంతో, నిజమైన రాజకీయ పరిష్కారమంటూ లేకుండా, మరిన్ని సమస్యలను సృష్టించి మరీ, ఇరాక్‌ను అమెరికా ఇప్పుడు దాని కర్మానికి దానిని వదిలేసింది. సద్దాం హుస్సేన్ దగ్గర సామూహిక విధ్వంసక ఆయుధాలున్నాయని, ఆయన ఉనికి ప్రపంచానికి తీవ్ర ప్రమాదమన్న వాదనతో ఇరాక్ మీద అమెరికా దాడి జరిగింది. అటువంటి ఆయుధాలేమీ ఎప్పటికీ దొరక్కపోగా, అమెరికా, బ్రిటన్ కట్టుకథలతో ప్రపంచాన్ని మోసం చేశాయన్నది యుద్ధం మధ్యలోనే తేలిపోయింది. అయినా, అడ్డగోలు వాదనలతో అమెరికా ఆ దండయాత్రను కొనసాగించింది. ఆ తరువాత సద్దాం వాసనలను, బాత్‌పార్టీ మూలాలను సమూలంగా నిర్మూలించే పేరిట ఇరాక్ సైన్యాన్ని, అక్కడి ప్రభుత్వ వ్యవస్థలను కూడా నాశనం చేసింది. ఉపాధి కోల్పోయిన లక్షలాదిమంది మాజీ సైనికులు, కొత్త అధికార వ్యవస్థలో చోటుదక్కని బాత్ పార్టీ సభ్యులు, విభిన్న వర్గాలూ తెగలు వేర్వేరు శక్తులుగా తయారైనాయి. మత మిలీషియాలు అనేకం విస్తరించాయి. సద్దాం లేని ఇరాక్‌లో ఒక బలమైన ప్రత్యామ్నాయ వ్యవస్థను ఏర్పాటు చేయకపోవడంతో పాటు, ఉన్నవాటిని మిగలనివ్వని ఫలితం ఇది. తన భద్రత కోసం ఇరాక్ ఎల్లకాలం అమెరికా సైన్యాలమీద ఆధారపడలేదన్నది నిజమే. కానీ, అఫ్ఘానిస్తాన్‌లో జరిగింది ఏమిటో అందరం చూశాం. ఆ దేశం నుంచి మిగిలిన ఆ కాస్త అమెరికా సైన్యం అలా విమానాల్లో తరలిపోగానే, తాలిబాన్ విరుచుకుపడి అతి సులభంగా అధికారాన్ని వశం చేసుకుంది. సెప్టెంబర్ 11 ఘటన తరువాత అమెరికా చేసిన యుద్ధాల వల్ల యాభైలక్షల మంది మరణించారు, నాలుగుకోట్ల జనాభా నిరాశ్రయులైనారు. దురాక్రమణ చేసిన సైనికులు తరలిపోయినప్పటికీ, బాధితదేశం చాలా కాలం పాటు ఆ పర్యవసానాలను అనుభవిస్తూనే ఉంటుంది. ఇరాక్ యుద్ధం దుష్ప్రభావాలను పశ్చిమాసియా మాత్రమే కాక, యావత్ ప్రపంచం చవిచూసింది. ఇప్పుడు అమెరికన్ సైనికులు వదిలేసిన ఇరాక్ రేపటి రోజుల్లో ఏ విధంగా తయారవుతుందో చూడాలి.

# నవీ పిళ్లేకు నోబెల్ శాంతి పురస్కారం



**మొదటిపేజీ తరువాయి -** నైతిక నిబద్ధతతో ప్రపంచ న్యాయ వ్యవస్థను బలోపేతం చేయడంలో ఆమె పోషించిన పాత్రను కమిటీ కొనియాడింది. దక్షిణాఫ్రికాలోని డర్బన్‌లో వర్ణవివక్ష పాలనలో మగ్గుతున్న ఒక భారత తమిళ మూలాలు ఉన్న కుటుంబంలో నవీ పిళ్లే జన్మించారు. సమాజంలో పాతుకుపోయిన తీవ్రమైన వివక్ష, వేర్పాటువాదాన్ని ధైర్యంగా ఎదుర్కొంటూ న్యాయవాదిగా తన ప్రస్థానాన్ని ప్రారంభించారు. వర్ణవివక్షకు వ్యతిరేకంగా గళమెత్తిన నెల్సన్ మండేలా వంటి ఎందరో ఉద్యమకారులకు ఆమె న్యాయవాదిగా అండగా నిలిచారు. తన సుదీర్ఘ కెరీర్‌లో ఆమె దక్షిణాఫ్రికా హైకోర్టు న్యాయమూర్తిగా, రువాండా అంతర్జాతీయ క్రిమినల్ ట్రైబ్యునల్ , అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు న్యాయమూర్తిగా కీలక బాధ్యతలు నిర్వర్తించారు. ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల హైకమిషనర్‌గానూ సేవలందించారు. ఇటీవల వరకు ఆక్రమిత పాలస్తీనా భూభాగంపై యూఎన్ ఏర్పాటు చేసిన స్వతంత్ర అంతర్జాతీయ విచారణ కమిషన్‌కు అధ్యక్షత వహించారు. ప్రస్తుతం ఆమె మయన్మార్‌పై నమోదైన జాతి నిర్మూలన కేసులో అంతర్జాతీయ న్యాయస్థానంలో న్యాయమూర్తిగా వ్యవహరిస్తున్నారు. రువాండా ట్రైబ్యునల్‌లో నవీ పిళ్లే పాత్ర చరిత్రాత్మకమైనది. అత్యాచారం, లైంగిక హింసను కేవలం సాధారణ నేరాలుగా కాకుండా, మానవత్వానికి వ్యతిరేక నేరాలుగా, జాతి నిర్మూలన చర్యగా పరిగణించడంలో ఆమె కీలక పాత్ర పోషించారు. కేవలం విద్వేషపూరిత ప్రచారం ద్వారా జాతి నిర్మూలనకు ప్రేరేపించారన్న ఆరోపణలపై ఒక నిందితుడిపై విచారణ జరగడంలోనూ ఆమె ప్రభావం ఉంది. ఇది అంతర్జాతీయ న్యాయ చరిత్రలోనే ఒక మైలురాయిగా నిలిచిపోయింది. ప్రపంచంలో యుద్ధాలు, ఘర్షణలు పెరిగిపోతున్నాయని, అంతర్జాతీయ చట్టబద్ధ పాలన తీవ్రమైన ఒత్తిడిని ఎదుర్కొంటోందని నోబెల్ కమిటీ తన ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేసింది. అధికార రాజకీయాల ప్రాబల్యం పెరిగి, న్యాయ వ్యవస్థలు బలహీనపడుతున్నాయని పేర్కొంది. ఇలాంటి క్లిష్ట సమయంలో, శాంతికి న్యాయమే పునాది అని, అరాచకం, అధికార దర్పం మధ్య న్యాయాన్ని కాపాడే న్యాయమూర్తుల పాత్ర అత్యంత కీలకమని నొక్కి చెప్పింది. నవీ పిళ్లే వంటి ధైర్యవంతులు దేశాలను, నాయకులను జవాబుదారీగా నిలబెడుతూ, హింస బాధితులకు ఆశాకిరణంగా నిలుస్తున్నారని ప్రశంసించింది. ఆమె నిబద్ధత, స్వాతంత్ర్యం, అపారమైన అనుభవం ఆమెను మన కాలంలోని అత్యంత గౌరవనీయమైన అంతర్జాతీయ న్యాయవేత్తలలో ఒకరిగా నిలబెట్టాయని కమిటీ పేర్కొంది. ఆల్ఫ్రెడ్ నోబెల్ ఆశయాలకు అనుగుణంగా దేశాల మధ్య సౌభ్రాతృత్వాన్ని పెంపొందించడంలో ఆమె చేసిన కృషి స్ఫూర్తిదాయకమని కొనియాడింది.

## నోయిడా విమానాశ్రయానికి మోదీ పేరు

**మొదటిపేజీ తరువాయి -** యోగి ఆదిత్యనాథ్ వెల్లడించారు. ఈ మేరకు రాష్ట్ర మంత్రివర్గం తీర్మానాన్ని ఆమోదించిందని తెలిపారు. శుక్రవారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో మొత్తం 39 ప్రతిపాదనలకు ఆమోదం లభించింది. అనంతరం మీడియాతో మాట్లాడిన యోగి.. దేశ, రాష్ట్ర అభివృద్ధిలో మోదీ 25 ఏళ్ల ప్రజా సేవ కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. ఉత్తర్‌ప్రదేశ్‌తో ప్రధానికి ప్రత్యేక అనుబంధం ఉందని, వారణాసి నుంచి ఎంపీగా ఎన్నికైన ఆయన నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు సాగుతోందని చెప్పారు. 2017కు ముందు రాష్ట్రంలో మౌలిక సదుపాయాలు అంతంతమాత్రంగానే ఉండేవని యోగి పేర్కొన్నారు. ప్రస్తుతం ఎక్స్‌ప్రెస్‌వేలు, జాతీయ రహదారులు, మెట్రో, రీజినల్ ర్యాపిడ్ ట్రాన్సిట్ వ్యవస్థలతో రవాణా సౌకర్యాలు గణనీయంగా మెరుగయ్యాయని తెలిపారు. అయోధ్య రామమందిర నిర్మాణం, కాశీ విశ్వనాథ్ కారిడార్ అభివృద్ధి వంటి కార్యక్రమాలను కూడా ప్రస్తావించారు. జెవార్‌లో నిర్మిస్తున్న నోయిడా విమానాశ్రయం ఉత్తర్‌ప్రదేశ్‌కు అందించిన గొప్ప బహుమతిగా యోగి అభివర్ణించారు. ఇది భవిష్యత్తులో దేశంలోనే కీలక విమానయాన కేంద్రంగా ఎదుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ విమానాశ్రయం తొలి దశను ప్రధాని మోదీ ఈ ఏడాది మార్చిలో ప్రారంభించారు. మొదటి దశలో ఏడాదికి సుమారు 1.2 కోట్ల మంది ప్రయాణికులకు సేవలందించే సామర్థ్యం ఉండనుంది. నాలుగు దశల నిర్మాణం పూర్తయితే ఆసియాలోనే అతిపెద్ద విమానాశ్రయాల్లో ఒకటిగా నిలవనుంది.

## భద్రతా వలయంలో ఢిల్లీ!

**మొదటిపేజీ తరువాయి -** ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా కాక్రోచ్ జనతా పార్టీ, ప్రతిపక్ష ఇండియా కూటమి తలపెట్టిన భారీ నిరసనల నేపథ్యంలో దేశ రాజధాని ఢిల్లీ కట్టుదిట్టమైన భద్రతా వలయంలోకి వెళ్లింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. 20,000 మందికి పైగా పోలీసులు, పారామిలిటరీ బలగాలను మోహరించి, దేశ రాజధానిలో భారీ భద్రతా ఏర్పాట్లు చేసింది. పరిస్థితి తీవ్రత దృష్ట్యా కేంద్ర హోంమంత్రి అమిత్ షా తన అధికారిక పర్యటనలు, అపాయింట్‌మెంట్లు రద్దు చేసుకున్నారు. గత రెండు రోజులుగా ఆయన ఉన్నతాధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ, భద్రతా చర్యలను స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. మరోవైపు, ఈరోజు జంతర్ మంతర్ వద్ద తలపెట్టిన నిరసన ప్రదర్శనకు పోలీసులు అనుమతి నిరాకరించారు. భద్రతా చర్యల్లో భాగంగా, ఢిల్లీలోని 57 మెట్రో స్టేషన్లను రెండు రోజుల పాటు మూసివేయాలని పోలీసులు మెట్రో అధికారులను కోరారు. అలాగే, న్యూఢిల్లీ, హజ్రత్ నిజాముద్దీన్ స్టేషన్లకు వచ్చే పలు రైళ్లను ఈరోజు రద్దు చేస్తున్నట్లు రైల్వే శాఖ ప్రకటించింది. జంతర్ మంతర్ పరిసరాల్లో సీసీటీవీలు, ఫేషియల్ రికగ్నిషన్ కెమెరాలతో నిఘాను కట్టుదిట్టం చేశారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ నివాసం, ఈసీ కార్యాలయం వద్ద ఇప్పటికే ఉన్న జడ్ం భద్రతతో పాటు భారీగా భద్రతను పెంచారు. ఇదిలా ఉండగా, ఢిల్లీకి వస్తున్న తమ కార్యకర్తలను నాగ్‌పూర్, భోపాల్ వంటి నగరాల్లోనే పోలీసులు అడ్డుకుంటున్నారని సీజేపీ నేతలు ఆరోపిస్తున్నారు. సోషల్ మీడియా పోస్టులపై కూడా ప్రత్యేక నిఘా పెట్టినట్లు అధికారులు వెల్లడించారు.ం

## జీఓ 59 పెండింగ్ దరఖాస్తులకు నెలలోగా పరిష్కారం

**మొదటిపేజీ తరువాయి -** అలాగే జీహెచ్‌ఎంసీ, హెచ్‌ఎండీఏ, డీటీసీపీ వంటి సంస్థల నుంచి ముందస్తు అనుమతులు పొంది 22-ఏ జాబితాలో ఉన్న ఇళ్లు, ప్లాట్లు, ఫ్లాట్ల రిజిస్ట్రేషన్లకు కూడా అనుమతి ఇస్తున్నట్లు మంత్రి పొంగులేటి ప్రకటించారు.

## ఫలితాలు వచ్చినప్పుడే ప్రజాస్వామ్యం ఉన్నట్టా?




**మొదటిపేజీ తరువాయి -** కాంగ్రెస్ పార్టీకి, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి ప్రజా తీర్పును గౌరవించడం అలవాటు లేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. రాహుల్ గాంధీ పనితీరులో ఒక వింత, ప్రమాదకరమైన ధోరణి కనిపిస్తోందని ఆయన ఆరోపించారు. వారికి అనుకూలంగా ఫలితాలు వచ్చినప్పుడే ప్రజాస్వామ్యం ఉన్నట్టా? అని ప్రశ్నించారు. ఫలితాలు వ్యతిరేకంగా వస్తే రాజ్యాంగ సంస్థలపై విష ప్రచారం చేస్తారా? అని నిలదీశారు. కాంగ్రెస్ పార్టీ తన రాజకీయ ప్రయోజనాలకు అనుగుణంగా పనిచేయనప్పుడల్లా ఎన్నికల సంఘం, కాగ్, న్యాయవ్యవస్థ, పార్లమెంట్ వంటి రాజ్యాంగ సంస్థల విశ్వసనీయతను దెబ్బతీయడం అలవాటుగా మార్చుకుందని ఆయన ఆరోపించారు. ప్రజాతీర్పు వ్యతిరేకంగా వచ్చినప్పుడు, రాజ్యాంగ సంస్థలు అవినీతిమయమయ్యాయని కాంగ్రెస్ నేతలు ఆరోపణలకు దిగుతున్నారని కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఈ కీలకమైన సంస్థలపై ప్రజలు ఉంచిన నమ్మకాన్ని దెబ్బతీసే లక్ష్యంతోనే కాంగ్రెస్ ఇలాంటి ప్రచారాలు చేస్తోందని ఆయన విమర్శించారు.

# విజయవాడకు విచ్చేస్తున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

**మొదటిపేజీ తరువాయి -**

విజయవాడ ఇంద్రకీలాద్రిపై జరగనున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పాల్గొననున్నారు. అక్టోబర్ 14వ తేదీన ఆమె దుర్గమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయనున్నారు. ఈ నేపథ్యంలో అధికారులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. అక్టోబర్ 11 నుంచి 20వ తేదీ వరకు పది రోజుల పాటు ఈ ఉత్సవాలు అత్యంత వైభవంగా జరగనున్నాయి. రాష్ట్రపతితో పాటు, ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా అమ్మవారిని దర్శించుకోనున్నారు. అక్టోబర్ 16న మూలా నక్షత్రం రోజున ఆయన రాష్ట్ర ప్రభుత్వం తరఫున కనకదుర్గమ్మకు పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. ఈ ఉత్సవాలకు సుమారు 20 లక్షల నుంచి 25 లక్షల మంది భక్తులు వస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ దర్శన టికెట్ల విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. ఉత్సవాలు జరిగే పది రోజుల పాటు రూ.100, రూ.300, రూ.500 ధర గల దర్శన టికెట్లను పూర్తిగా రద్దు చేసింది. కేవలం ఉచిత దర్శనంతో పాటు, త్వరితగతిన దర్శనం కోరుకునే వారి కోసం రూ.1000 ప్రత్యేక శీఘ్రదర్శనం టికెట్‌ను మాత్రమే అందుబాటులో ఉంచింది. ఈ టికెట్లను 'మన మిత్ర' వాట్సాప్ సేవ ద్వారా పొందవచ్చని అధికారులు తెలిపారు. సామాన్య భక్తులకు ఇబ్బంది లేకుండా దర్శనం కల్పించేందుకు ప్రాధాన్యత ఇస్తున్నామని, ఉదయం 6 నుంచి 8 గంటల వరకు మాత్రమే ప్రోటోకాల్, వీఐపీ దర్శనాలకు సమయం కేటాయించినట్లు ఆలయ ఈవో వి.కె. శీనా నాయక్ తెలిపారు. రద్దీని బట్టి సాయంత్రం వేళ కూడా వీఐపీ దర్శనాలకు మరో స్లాట్ కేటాయించే అవకాశం ఉందని వివరించారు. భక్తుల కోసం భారీ క్యూ కాంప్లెక్స్‌లు, ఇతర మౌలిక సదుపాయాలను సిద్ధం చేశారు.



## అర్ధరాత్రి బర్త్‌డే వేడుకలా? జాగ్రత్త.. సజ్జనార్ హెచ్చరిక!

**మొదటిపేజీ తరువాయి -** పైకొచ్చి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని, ట్యాంక్‌బండ్‌తో పాటు నగరంలోని ప్రధాన రహదారులు, చెరువులు, పార్కుల వద్ద అర్ధరాత్రి వేళల్లో పుట్టినరోజు వేడుకలు, కేక్ కటింగ్‌లు చేయవద్దని నగర ప్రజలను కోరారు. ముఖ్యంగా యువతకు, తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేస్తున్నట్లు చెప్పారు. సంతోషంగా జరుపుకోవాల్సిన పుట్టినరోజు వేడుకలు క్షణికావేశం, నిర్లక్ష్యం వల్ల కుటుంబాలకు తీరని శోకాన్ని మిగులుస్తుండటం బాధాకరమన్న సజ్జనర్, రెండు రోజుల క్రితం అర్ధరాత్రి 2 గంటల సమయంలో ట్యాంక్‌బండ్‌పై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆరేళ్ల చిన్నారి పుట్టినరోజు నాడే దుర్మరణం చెందడం ఎంతో కలిచి వేసిందని తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే పోలీసు సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని, క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించి కాపాడేందుకు శతవిధాలా ప్రయత్నించినప్పటికీ ప్రాణాలు నిలపలేకపోయినట్లు పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ఠమైన ముందస్తు చర్యలు చేపట్టేందుకు పోలీస్ ఉన్నతాధికారులతో కలిసి ట్యాంక్ బండ్?పై ప్రమాద స్థలాన్ని పరిశీలించామని సజ్జనర్? తెలిపారు. అక్కడ జరుగుతున్న ప్రమాదాలపై వివిధ ప్రభుత్వ విభాగాలతో కలిసి సమగ్ర సమీక్ష నిర్వహించామన్న ఆయన, పుట్టినరోజు అనేది కుటుంబానికి సంబంధించిన వ్యక్తిగత వేడుక అని, దానిని ఇళ్ల వద్ద లేదా ఏదైనా సురక్షితమైన ప్రదేశాల్లో మాత్రమే జరుపుకోవాలని స్పష్టం చేశారు. అర్ధరాత్రి వేళల్లో రోడ్లపై జనసంచారం ఉండకపోవడంతో వాహనాలు మితిమీరిన వేగంతో దూసుకొస్తుంటాయన్న సజ్జనర్, అలాంటి సమయంలో చిన్న పిల్లలను వెంటేసుకుని నడిరోడ్డుపైకి రావడం ఎంత మాత్రం వివేకం కాదని ప్రతి ఒక్కరూ గుర్తించాలని చెప్పారు. అసలు ట్యాంక్‌బండ్‌పై ఇలాంటి వేడుకలు నిర్వహించడం నిబంధనల ప్రకారం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. గతంలోనే జీహెచ్‌ఎంసీ దీనిపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందని గుర్తు చేశారు. తమ పోలీసులు నిరంతరం పహారా కాస్తూ అక్కడికి వచ్చేవారిని పంపిస్తున్నప్పటికీ, అర్ధరాత్రి పూట మళ్లీ వచ్చి వేడుకలు చేసుకోవడం వల్లే ఇలాంటి



విషాదాలు పునరావృతం అవుతున్నాయని, కేవలం క్షణికానందం కోసం చేసే పొరపాట్ల వల్ల అమూల్యమైన ప్రాణాలను పోగొట్టుకోవద్దని సూచించారు. ఇకపై ఎవరూ కూడా అర్ధరాత్రి వేళల్లో ట్యాంక్‌బండ్, చెరువులు, బహిరంగ ప్రదేశాల వద్దకు వచ్చి సంబురాలు చేసుకోవద్దని విజ్ఞప్తి చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## బీసీలకు 34 శాతం కంటే ఎక్కువ సీట్లు ఇస్తాం

**మొదటిపేజీ తరువాయి -** తెప్పించాం. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా బీసీలను ఆదుకుంటాం. ఆయా వర్గాలు బాగుపడితే టీడీపీ బలపడుతుందనేది వైఎస్సార్సీపీ కుట్ర. నేను హామీ ఇస్తున్నా, స్థానిక ఎన్నికల్లో తప్పకుండా 34 శాతం కంటే ఎక్కువ సీట్లు పార్టీ పరంగా ఇస్తాం" అని చంద్రబాబు అన్నారు." ఇప్పటివరకు 40 లక్షల 58 వేల పట్టాదార్ పాస్‌పుస్తకాలు ఇచ్చాం. అక్టోబర్‌లోనే 793 గ్రామాల్లో 4 లక్షల 58 వేలమందికి పాస్ పుస్తకాలిచ్చాం. ఒక్క ప్రకాశం జిల్లాలోనే 24,116 పాస్‌పుస్తకాలు ఇచ్చాం. గత ప్రభుత్వంలో మీ ఆస్తి, బొమ్మ ఎవరిదో పెట్టేవారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్టును రద్దుచేశాం. మేము రాజముద్రతో పట్టాదార్ పాస్‌పుస్తకాలు ఇస్తున్నాం. రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేస్తామని చెప్పాం, చేస్తున్నాం. కార్యాలయాల చుట్టూ రైతులు తిరిగే పరిస్థితి లేకుండా చేశాం. భూమి మీదే, హక్కు మీదే అదే మా కూటమి ప్రభుత్వం మార్క్. ఎన్నో ఏళ్లు పెండింగ్‌లో ఉన్న రిజర్వాయర్ నిర్మాణానికి శ్రీకారం చుట్టాం. ఈ రిజర్వాయర్ వల్ల 9,500 ఎకరాలకు సాగునీరు అందుతుంది. ఈ రిజర్వాయర్ వల్ల 15 గ్రామాల్లో 30 వేలమందికి తాగునీరు అందుతుంది. రిజర్వాయర్ల నిర్మాణాల నాణ్యత ప్రమాణాల్లో కూటమి ఎలాంటి రాజీపడదు.

## ఆంధ్రప్రదేశ్‌కు రూ. 20 లక్షల కోట్ల పెట్టుబడులే లక్ష్యం

**మొదటిపేజీ తరువాయి -** తమ ప్రభుత్వ ప్రధాన అజెండా అని ఆయన స్పష్టం చేశారు. పారదర్శక విధానాలు, పరిశ్రమలకు వేగవంతమైన అనుమతులు, పారిశ్రామికవేత్తలకు అనుకూలమైన వాతావరణం సృష్టించడం ద్వారా రాష్ట్ర ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మనోహర్ వివరించారు. గత వైసీపీ పాలనలో నెలకొన్న అనిశ్చితిని తొలగించి, పారిశ్రామిక వర్గాల్లో మళ్లీ భరోసా నింపడంలో తమ ప్రభుత్వం విజయం సాధించిందని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వాన్ని విమర్శిస్తూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం వైసీపీ బెదిరింపు రాజకీయాలకు పాల్పడిందని మనోహర్ ఆరోపించారు. దీనివల్ల ప్రజాస్వామ్య విలువలు దెబ్బతిని, ప్రజలు స్వేచ్ఛను కోల్పోయారని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం రాష్ట్రంలో భయరహిత వాతావరణాన్ని నెలకొల్పిందని, శాంతిభద్రతలు, పౌర హక్కులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన వైసీపీ రాజకీయ భవిష్యత్తుపై జోస్యం చెప్పారు. రానున్న ఎన్నికల్లో ప్రస్తుతం ఆ పార్టీకి ఉన్న 11 అసెంబ్లీ స్థానాలు కూడా దక్కవని, వైసీపీ పతనం అనివార్యమని అన్నారు. ప్రజలు ఇప్పటికే గత పాలనను తిరస్కరించారని, సంక్షేమం, అభివృద్ధిపై కూటమి ప్రభుత్వం చూపుతున్న చొరవపై బలమైన విశ్వాసంతో ఉన్నారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు నో



**మొదటిపేజీ తరువాయి -** కల్పించాలన్న ప్రభుత్వ లక్ష్యానికి ప్రస్తుతానికి అడ్డంకి ఏర్పడింది. ఈ రిజర్వేషన్లను అమలు చేస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీలకు కలిపి మొత్తం రిజర్వేషన్లు 50 శాతం పరిమితిని దాటుతాయని హైకోర్టు గతంలో పేర్కొంది. ఆ మేరకు ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేసింది. వెనకబడిన తరగతులకు తగిన ప్రాధాన్యం కల్పించాలన్న ఉద్దేశంతో 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 20న గ్రామీణ స్థానిక సంస్థలకు సంబంధించి జీవో 105 జారీ చేసింది. పట్టణ స్థానిక సంస్థల్లో 33.33 శాతం రిజర్వేషన్ల అమలుకు ఆగస్టు 19న మరో ఉత్తర్వులు ఇచ్చింది. ఈ నిర్ణయాలపై న్యాయస్థానాల్లో సవాళ్లు ఎదురయ్యాయి. 2020లోనూ 34 శాతం బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులను హైకోర్టు కొట్టివేసింది. రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం.. స్థానిక సంస్థల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు కలిపి రిజర్వేషన్లు సాధారణంగా 50 శాతం మించకూడదు. అంతకంటే ఎక్కువ రిజర్వేషన్లు కల్పించాలంటే వెనుకబాటుతనంపై సమగ్ర అధ్యయనం, విశ్వసనీయ గణాంకాలు అవసరమని న్యాయస్థానాలు స్పష్టం చేశాయి. ఈ నేపథ్యంలో బీసీ రిజర్వేషన్ల అంశం సుప్రీంకోర్టు తాజా నిర్ణయం రాష్ట్రంలో రాజకీయంగా, న్యాయపరంగా ప్రాధాన్యం సంతరించుకుంది.

# నేను ఏ మతాన్ని కించపరచలేదు: ఇర్ఫాన్ పఠాన్

**వ్యూస్ కోసమే కొందరు ఇలా చేస్తున్నారన్న ఇర్ఫాన్ పఠాన్**

**తన నుంచి నేరుగా వచ్చే వార్తలను నమ్మాలని సూచన**

**తప్పుడు సమాచారాన్ని షేర్ చేయవద్దన్న ఇర్ఫాన్**

భారత మాజీ క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్, తన పేరుతో సోషల్ మీడియాలో వ్యాప్తి చెందుతున్న నకిలీ వార్తలపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు. తాను ఏ మతాన్ని కించపరిచేలా ఎప్పుడూ మాట్లాడలేదని స్పష్టం చేశాడు. కొంతమంది కేవలం వ్యూస్ కోసం, ఎలాంటి ఆధారం లేకుండా తన పేరును వాడుకుంటూ తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తున్నారని ఇన్‌స్టాగ్రామ్ పోస్టులో పేర్కొన్నాడు. "నా పేరుతో ఆధారం లేకుండా, కేవలం వ్యూస్ కోసం ఫేక్ న్యూస్ సర్క్యులేట్ అవుతోంది. దయచేసి ఎవరూ నమ్మవద్దు, షేర్ చేయవద్దు" అని ఇర్ఫాన్ తన పోస్టులో కోరాడు. తన నుంచి అధికారికంగా సమాచారం వస్తే తప్ప, ఇతర వార్తలను విశ్వసించవద్దని అభిమానులకు విజ్ఞప్తి చేశాడు. "నేను నా మతంతో సహా ఏ మతాన్ని కూడా ఎప్పుడూ కించపరచలేదు. ఇలాంటి తప్పుడు ప్రచారాలను నమ్మే ముందు లేదా ఇతరులకు పంపే ముందు వాస్తవాలను సరిచూసుకోవాలని ప్రతి ఒక్కరినీ కోరుతున్నాను" అని ఇర్ఫాన్ వివరించాడు. ఈ మేరకు అతడు చేసిన పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అయింది.



తొలివార్త
శనివారం 10 -10 - 2026

## ప్రమాదవశాత్తు మురికి కాలువలోకి దూసుకెళ్లిన ద్విచక్ర వాహనం

**మైనారిటీ కాలేజీ పక్కన ఘటన..**

**స్వల్ప గాయాలతో బయటపడ్డ కుటుంబ సభ్యులు**



**భద్రాద్రి జిల్లా బూర్గంపాడు అక్టోబర్ 09 ( తొలివార్త ):** ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనం అదుపుతప్పి మురికి కాలువలో పడిపోయిన ఘటన సారపాకలో చోటుచేసుకుంది.ఈ ప్రమాదంలో వాహనంపై ప్రయాణిస్తున్న వారు స్వల్ప గాయాలతో బయటపడటంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. రెడ్డిపాలెం నుంచి కుటుంబంతో కలిసి వ్యక్తిగత పనుల నిమిత్తం ద్విచక్ర వాహనంపై సారపాక మసీదు రోడ్డు వైపు వెళ్తుండగా, మార్గమధ్యంలోని సారపాక మైనారిటీ కాలేజీ పక్కన వాహనం అదుపుతప్పి పక్కనే ఉన్న మురికి కాలువలో పడిపోయింది.ఈ ఘటనతో వాహనంలో వాహనదారుడి తో పాటు ఉన్న మహిళ ఒక్కసారిగా ఆందోళనకు గురయ్యారు.అయితే అదృష్టవశాత్తూ వారు స్వల్ప గాయాలతో బయటపడటంతో పెను ప్రమాదం తప్పింది.ఈ ఘటనతో మురికి కాలువల వద్ద తగిన రక్షణ చర్యలు,హెచ్చరిక సూచికలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి ప్రమాదకరంగా ఉన్న కాలువల వద్ద రక్షణ గోడలు లేదా బారికేడ్లు ఏర్పాటు చేయాలని, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## రవీంద్ర పబ్లిక్ స్కూల్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**మండల ప్రజలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపిన ప్రిన్సిపాల్ దొడ్డ రమేష్**



**భద్రాద్రి జిల్లా అక్టోబర్ 09 ( తొలివార్త ):** అశ్వాపురం మండల కేంద్రంలో రవీంద్ర పబ్లిక్ స్కూల్‌లో శుక్రవారం ముందస్తు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో మహిళా ఉపాధ్యాయురాలు, రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ దుస్తులు ధరించి బతుకమ్మ పాటలు పాడుతూ ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. దీంతో పాఠశాల ఆవరణలో పండుగ సందడి నెలకొంది.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ దొడ్డ రమేష్, ఈ సందర్భంగా ముందుగా బతుకమ్మ శుభాకాంక్షలు మండల ప్రజలకు తెలియజేస్తూ, బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తూ, ప్రకృతిని ఆరాధించే గొప్ప పండుగ అని పేర్కొన్నారు. వివిధ రకాల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, పాటలు పాడుతూ జరుపుకునే ఈ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ఐక్యతకు ప్రతీక అని అన్నారు. ప్రకృతిలో లభించే పూలను పూజించడం ద్వారా ప్రకృతి పరిరక్షణ ప్రాముఖ్యతను ఈ పండుగ చాటిచెబుతుందని వివరించారు. తరతరాలుగా వస్తున్న తెలంగాణ సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో బతుకమ్మ పండుగ కీలక పాత్ర పోషిస్తుందని, విద్యార్థులు మన సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఇలాంటి వేడుకలు విద్యార్థుల్లో సాంస్కృతిక విలువలు, సంప్రదాయాల పట్ల గౌరవాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ దొడ్డ రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని బతుకమ్మ పాటలతో సందడి చేశారు. సంప్రదాయ పండుగను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక కావడం అభినందనీయం




**తుర్కపల్లి, అక్టోబర్ 09 ( తొలివార్త ):** రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు తుర్కపల్లి మండలం మోడల్ స్కూల్ విద్యార్థులు ఎంపిక కావడం అభినందనీయమని డిఇఓ బిక్షపతి అన్నారు. ఆలేరు మండలంలో నిర్వహించిన కబడ్డీ అసోసియేషన్ జిల్లా ఆధ్వర్యంలో మోడల్ స్కూల్ విద్యార్థులు జిల్లా జట్టుకు ఎంపికైనట్లు తెలిపారు. మోడల్ స్కూల్ , కాలేజ్ విద్యార్థులు బానోతు అమూల్య ,గౌడుగు బాష్విని జిల్లా జట్టుకు ఎంపిక కావడం పట్ల ఎంఈఓ మంజూషా రాణి ,కళాశాల ప్రిన్సిపల్ అంబటి శోభారాణి, ఫిజికల్ డైరెక్టర్ పల్లె రమేష్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర స్థాయి కబడ్డీ బాలబాలికల గవర్నమెంట్ ఖమ్మం జిల్లాలోని కొత్తగూడెంలో ఈనెల 10 నుండి 13 వరకు జరుగు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు

## ఎల్ నీనో రైతులకు అవగాహన సదస్సు



**తుర్కపల్లి అక్టోబర్ 09 ( తొలివార్త ):** తుర్కపల్లి మండలం తిరుమలపురం గ్రామంలో రైతు నేస్తం, ఎఫ్ పి ఓ ఆర్గనైజేషన్ సంస్థల ఆధ్వర్యంలో ఎల్ నీనో ప్రభావం వల్ల రాబోవు కరువును ఎదుర్కొనేందుకు రైతులకు అవగాహన సదస్సు కల్పించారు. ఈ సందర్భంగా ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎల్ నీనో ప్రభావం వల్ల రైతులు ప్రత్యామ్నాయ పంటలను వేయాలని, నీటిని పొదుపుగా వాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్ సముద్రాల వెంకటేష్, రైతు నేస్తం సంఘం అధ్యక్షులు చాడ కరుణాకర్ రెడ్డి, రైతు నేస్తం, ఎఫ్ పి ఓ సంఘాల వర్కర్స్, గ్రామ రైతులు పాల్గొన్నారు

## ముందస్తుగా బతుకమ్మ వేడుకలు



**యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 09 ( తొలివార్త ): జిల్లా ప్రతినిధి** గుండాల మండల కేంద్రంలోని శాంతి నికేతన్ పాఠశాల లో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులు రంగురంగుల పూలతో బతుకమ్మను పే ర్చుకొని విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లిదండ్రులతో పాటు పాఠశాల జరిగిన కార్యక్రమానికి హాజరై ఆడుతూ పాడుతూ బతుకమ్మ ఉత్స వాళ్లను ఘనంగా నిర్వహించారు విద్యార్థులు పేర్చొచ్చిన బతుకమ్మలో ప్రథమ బహుమతి శాన్వి బ్రాహ్మణ పెల్లి రెండవ బహుమతి జాహ్నవి మూడవది మండల కేంద్రంలో చెందిన సంధ్య విద్యార్థులకు బహుమతి అందజేశారు ప్రతి విద్యార్థి ఆట పాటలతో పాటు సంస్కృతి కార్యక్రమం పాల్గొని తమ ప్రతిభను చూపాలని అన్నారు ఇందులో భాగంగా ఒక్కేసి పువ్వేసి చందమామ దాండియా నృత్యం పాటలతో విద్యార్థులు ఆడి మనం ఎందుకు చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మాధవి వినోద్ వీర స్వాములు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## ఆర్టీఐ అమలులో సూర్యాపేట జిల్లాకు అరుదైన గౌరవం

**రాష్ట్రంలోనే 'ఉత్తమ జిల్లా'గా ఎంపిక**

**గవర్నర్ చేతుల మీదుగా పురస్కారం అందజేత**




**సూర్యాపేట అక్టోబర్ 09 ( తొలివార్త ):** సమాచార హక్కు చట్టం అమలులో సూర్యాపేట జిల్లా రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచింది. పారదర్శకమైన పాలన, వేగవంతమైన సమాచార వేదికగా నిలవడంతో సూర్యాపేటను "ఉత్తమ ప్రతిభ కనబరిచిన జిల్లాగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, శుక్రవారం రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్ల వారి చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు .

**పారదర్శక పాలనకు దక్కిన గుర్తింపు**

ప్రజాస్వామ్యంలో పౌరులకు సమాచార హక్కు చట్టం ద్వారా వేగవంతమైన, ఖచ్చితమైన సేవలు అందిస్తూ, వినతులను ఎప్పటికప్పుడు పరిష్కరించడంలో సూర్యాపేట జిల్లా యంత్రాంగం ప్రత్యేక చొరవ చూపింది. జిల్లా అధికారులు ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి ఆర్టీఐ దరఖాస్తులను సమర్థవంతంగా పరిష్కరించడం వల్లే ఈ అరుదైన గుర్తింపు సాధ్యమైందని అధికారులు తెలిపారు.

**అభినందనల వెల్లువ**

రాష్ట్రంలోనే అత్యుత్తమ జిల్లాగా ఎంపికై అవార్డు అందుకున్న జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్‌కు జిల్లా అధికారులు, సిబ్బంది మరియు ప్రజాప్రతినిధులు హృదయపూర్వక అభినందనలు తెలిపినారు. అదనపు కలెక్టర్ బి.హరిసింగ్, అడిషనల్ ఎస్పీ రవీందర్ రెడ్డి, డిఆర్ఓ ప్రేమ్ రాజ్, సిపిఓ కిషన్, సిఎఫ్ఓ దామోదర్ రెడ్డి, ఆర్డీవో పురుషోత్తమ రెడ్డి, డిపిఆర్ఓ వల్లోజి శ్రీనివాసరావు డిడి అడల్ట్ ఎడ్యుకేషన్ సిహెచ్.అనిల్ కుమార్, ఇడి ఎస్ సి కార్పొరేషన్ ఉపేందర్, డిఎస్ డిఓ వెంకట్ రెడ్డి, డిఐఇఓ సులోచన రాణీ, జిఎమ్ ఇండస్ట్రీస్ భారతి, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లారీ ట్యాంకర్ల నుంచి డీజిల్ చోరీ చేస్తున్న నిందితుడి అరెస్ట్

**వలిగొండ, అక్టోబర్ 09 ( తొలివార్త ):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలో లారీల నుంచి డీజిల్ చోరీలకు పాల్పడుతున్న నిందితుడిని వలిగొండ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడి నుంచి చోరీకి సంబంధించిన సొత్తును, డీజిల్ విక్రయించి సంపాదించిన నగదును స్వాధీనం చేసుకున్నారు. విచారణలో భాగంగా వలిగొండ, రామన్నపేట, భువనగిరి పట్టణ పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన ఐదు కేసుల్లో నిందితుడి ప్రమేయం ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.

**మూడు లారీల నుంచి డీజిల్ చోరీ**

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వలిగొండ మండలం లోతుకుంట గ్రామానికి చెందిన కొత్త శ్రీనివాస్ (47) లారీ యజమాని. ఆయనకు చెందిన లారీతో పాటు అదే గ్రామానికి చెందిన రాచకొండ పెంటయ్య, పాక నరసింహలకు చెందిన మరో రెండు లారీలను లోడింగ్ నిమిత్తం విశాఖపట్నం తీసుకెళ్లి తిరిగి వచ్చారు. ఈ క్రమంలో సెప్టెంబర్ 20న మధ్యాహ్నం సుమారు 12 గంటలకు వలిగొండలోని భారత్ పెట్రోల్ బంక్ వద్ద మూడు లారీలను నిలిపి తమ ఇళ్లకు వెళ్లారు. సెప్టెంబర్ 21న తెల్లవారుజామున సుమారు 4 గంటలకు తిరిగి లారీల వద్దకు వచ్చి ట్రైలర్లో గాలిని తనిఖీ చేస్తుండగా, డీజిల్ ట్యాంకులు తెరిచి ఉండటాన్ని గమనించారు. పరిశీలించగా మూడు లారీల నుంచి డీజిల్ చోరీకి గురైనట్లు గుర్తించారు. దీంతో బాధితుడు కొత్త శ్రీనివాస్ వలిగొండ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు క్రైమ్ నంబర్ 251/2026, బీఎన్ఎస్ సెక్షన్ 303(2) కింద కేసు నమోదు



చేసి దర్యాప్తు చేపట్టారు.

**వాహన తనిఖీల్లో పట్టుబడిన నిందితుడు**

దర్యాప్తులో భాగంగా అక్టోబర్ 9న తెల్లవారుజామున 5 గంటలకు వలిగొండలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, అనుమానాస్పదంగా కనిపించిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో డీజిల్ చోరీలకు సంబంధించిన వివరాలు వెలుగులోకి వచ్చినట్లు పోలీసులు తెలిపారు. చోరీ చేసిన డీజిల్‌ను ఇతర వాహనదారులకు విక్రయించి సంపాదించిన నగదును కూడా స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడిని అరెస్టు చేసి న్యాయస్థానంలో హాజరుపరిచి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించేందుకు చర్యలు చేపట్టారు.

**ఐదు కేసుల్లో నిందితుడి ప్రమేయం**

పోలీసుల వివరాల ప్రకారం నిందితుడిపై నమోదైన కేసులు: క్రైమ్ నంబర్ 251/2026 -- బీఎన్ఎస్ 303(2), వలిగొండ



పోలీస్ స్టేషన్. క్రైమ్ నంబర్ 264/2026 -- బీఎన్ఎస్ 303(2), వలిగొండ పోలీస్ స్టేషన్. క్రైమ్ నంబర్ 216/2026 -- బీఎన్ఎస్ 303(2), రామన్నపేట పోలీస్ స్టేషన్. క్రైమ్ నంబర్ 215/2026 -- బీఎన్ఎస్ 303(2), రామన్నపేట పోలీస్ స్టేషన్. క్రైమ్ నంబర్ 345/2026 -- బీఎన్ఎస్ 305(ఎ), భువనగిరి పట్టణ పోలీస్ స్టేషన్.

**పోలీసు అధికారుల పర్యవేక్షణలో దర్యాప్తు**

యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ అక్షాంశ్ యాదవ్, ఐపీఎస్ పర్యవేక్షణలో, చౌటుప్పల్ డివిజన్ డీఎస్పీ పి. మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు రామన్నపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం. రవి కుమార్, వలిగొండ ఎస్ఐ ఎ. శ్రీకాంత్ రెడ్డి, వారి సిబ్బంది ఈ కేసు దర్యాప్తులో పాల్గొన్నారు. నిందితుడిని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన వలిగొండ పోలీసులను జిల్లా ఎస్పీ అభినందించి తగిన రీతిలో ప్రోత్సహించనున్నట్లు పోలీసులు తెలిపారు.

## సారపాక తాళ్ల గోమ్మూరు గ్రామల అభివృద్ధికి రూ.1.02 కోట్ల సైడ్ డ్రైన్ నిర్మాణం భూమి పూజ చేసిన

**ఎమ్మెల్యే, ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు**

**భద్రాద్రి జిల్లా అక్టోబర్ 09 ( తొలివార్త ):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక గ్రామానికి విచ్చేసిన పినపాక శాసనసభ్యులు, తెలంగాణ శాసనసభ ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు తొలుత సారపాకలోని శ్రీ సత్యనారాయణ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం, సారపాక గ్రామపంచాయతీ మరియు తాళ్ల గోమ్మూరు, గ్రామ పంచాయతీలలో రూ.1 కోటి 2 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న సైడ్ డ్రైన్ నిర్మాణ పనులకు, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, భూమి పూజ నిర్వహించారు.గ్రామంలో మురుగునీటి పారుదల సమస్యలను పరిష్కరించడంతో పాటు పరిసరాల పరిశుభ్రతను మెరుగుపరిచేందుకు సైడ్ డ్రైన్ నిర్మాణాలు ఎంతో ఉపయోగపడతాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరిచి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు పేర్కొన్నారు.గ్రామాల అభివృద్ధితో పాటు ప్రజల ఆరోగ్యం, పరిశుభ్రతకు సంబంధించిన



సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలిపారు.

సైడ్ డ్రైన్ నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టి, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అభివృద్ధి పనుల ద్వారా ప్రజలకు దీర్ఘకాలిక ప్రయోజనాలు కలిగేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.ప్రజా ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కట్టుబడి ఉందని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ పినపాక నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తాళ్లగోమ్మూరు గ్రామపంచాయతీ సర్పంచ్ గుమ్మడి కృష్ణవేణి, ఎంపీడీవో, మండల తహసిల్దార్, గ్రామ పంచాయతీ సెక్రెటరీ లు, ఐ టి సి అధికారులు మరియు సంబంధిత అధికారులు, మండల అధ్యక్షులు, సుధాకర్ రెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, కృష్ణ సాగరం సర్పంచ్,తాటి వాణి ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు మరియు ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతాహి సేవ-2026 కార్యక్రమంలో భాగంగా చెత్త బుట్టలు, మొక్కల పంపిణీ

**పరిశుభ్రతపై అవగాహన**

**చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్**

**చౌటుప్పల్, అక్టోబర్ 09 ( తొలివార్త ):** చౌటుప్పల్ పురపాలక సంఘం కార్యాలయంలో చైర్‌పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ అధ్యక్షతన మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో మెప్మా సిబ్బంది,మహిళా సంఘాల సభ్యులతో చెత్త బుట్టల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మున్సిపల్ కౌన్సిలర్లు,కో-ఆప్షన్ సభ్యులు హాజరయ్యారు.ఈ సందర్భంగా మహిళా సంఘాల సభ్యులకు,సంఘాల మొదటి మరియు రెండవ స్థాయి లీడర్లకు తడి చెత్త,పొడి చెత్త వేరు చేయడం,చెత్తను సరైన పద్ధతిలో నిర్వహించడం,పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ మాట్లాడుతూ..పట్టణ పరిశుభ్రత అనేది ప్రతి ఒక్కరి బాధ్యత అని,ప్రతి ఇంట్లో తడి చెత్త,పొడి చెత్తను వేరువేరుగా సేకరించి మున్సిపల్ సిబ్బందికి అందించాలని కోరారు.ప్రజలందరూ పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ,చౌటుప్పల్ పట్టణాన్ని స్వచ్ఛమైన పట్టణంగా తీర్చిదిద్దేందుకు సహకరించాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా,పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కల పంపిణీ చేశారు.ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని ,పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారా ఆరోగ్యకరమైన వాతావరణాన్ని నిర్మించుకోవాలని సూచించారు. పరిశుభ్రతను పాటిస్తూ,మొక్కలను పెంచుకుంటూ ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమం ద్వారా మహిళా సంఘాల సభ్యులు,ప్రజల్లో పారిశు



ధ్యం,చెత్త నిర్వహణ, పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, కొసనం రాకేష్ రెడ్డి,పోలేపల్లి లక్ష్మి ముత్తయ్య,పల్లె లావణ్య సురేందర్ రెడ్డి,ఉడుతల యాదయ్య,కొయ్యడ శేఖర్ గౌడ్,ఆలే శ్రీలత చిరంజీవి,కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి,బద్రి గాలయ్య, దేప రమ్య రాజు,పాక చిరంజీవి,బత్తుల వాణి విప్లవ కుమార్,ఉడుగు జ్యోతి రమేష్,గద్దం ఇందిరా రాజరత్నం,బత్తుల జయమ్మ దాసు,చింతల ఉమామహేశ్వరి సాయిలు,బుద్ద సురేష్,పిల్లలమర్రి మధుసూదన్ హన్ను మహమ్మద్,పస్తం గంగారాములు, సందగళ్ల విజయ సతీష్,మహమ్మద్ బాబా



షరీఫ్,షేక్ నాబీబి జానీ బాబా,మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీకాంత్,మున్సిపల్ మేనేజర్ శ్రీధర్ రెడ్డి,ఆర్వో అంజయ్య,సానిటరీ ఇన్స్పెక్టర్ హనుమాన్ ప్రసాద్,పర్యావరణ ఇంజనీర్ రేణు కుమార్, మున్సిపల్ వార్డ్ ఆఫీసర్లు,బిల్ కలెక్టర్లు,మెప్మా ఆర్పీలు,మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## విశాల భారతి పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీక**

**కరస్పాండెంట్ వీసం చైతన్య క్రాంతి వర్ధన్ రెడ్డి**

**చౌటుప్పల్, అక్టోబర్ 09 ( తొలివార్త ):** చౌటుప్పల్ పట్టణంలోని విశాల భారతి హైస్కూల్ లో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు.బతుకమ్మ పండుగలో భాగంగా నిర్వహించిన ఈ వేడుకల్లో కోలాట ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.విద్యార్థులు,వారి తల్లిదండ్రులు ఆటపాటలతో బతుకమ్మ సంబరాలను ఉత్సాహంగా జరుపుకున్నారు.రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మల చుట్టూ చిన్నారులు,మహిళలు ఆడిపాడారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ వీసం చైతన్య క్రాంతి వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీక అని అన్నారు.పూలను గౌరవించి పూజించే గొప్ప సంస్కృతి కేవలం తెలంగాణకే సొంతమని కొనియాడారు.ఈ సంస్కృతి,సంప్రదాయాలను ముందు తరాలకు



కూడా ఇదే విధంగా అందించాలని విద్యార్థులకు,తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ముత్యం శ్రీనివాస్,ఉపాధ్యాయినులు,ఉపాధ్యాయులు,విద్యార్థులు,వారి తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేశారు.

# పెన్షన్ల సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం వివక్ష తగదు

**పెన్షనర్లు ఉద్యమానికి సిద్ధం కండి.**

**ఎస్టీబీపీటి జిల్లా అధ్యక్షులు పరిష పుల్లయ్య.**



**ఖమ్మం అక్టోబర్ 09 ( తొలివార్త ):** ఐదు నెలలు గడిచిన అటాహసంగా ప్రారంభించిన న్యూ హెల్త్ స్కీమ్ అడుగు ముందుకు పోవడం లేదని రెండేళ్లు ఆలస్యంగా మంజూరు చేసిన డిఎ 33 వాయిదాలు ఇవ్వటం ఉద్యోగ విరమణ చేసిన పెన్షనర్ల బకాయిలు చెల్లింపులో విపరీత జాప్యం పెన్షనర్ల పట్ల వివక్షతకు నిదర్శనం అని రాష్ట్ర ప్రభుత్వ ఫింక్షనరుల సంఘం ఎస్టీబీపీటి జిల్లా అధ్యక్షులు పరిష పుల్లయ్య వివరించారు. శుక్రవారం ఎస్పిపిఐటి జిల్లా కార్యాలయం కృషి భవన్ లో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. సమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లా అధ్యక్షులు పరిషత్ పుల్లయ్య మాట్లాడుతూ ప్రభుత్వం వయోవృద్ధులైన పెన్షనర్ల సమస్యల పట్ల సత్వారం స్పందించి పరిష్కరించాలని కోరారు. హెల్త్ కార్డులు అప్లోడ్ చేసిన పెన్షనర్ల కార్డులు రావటం లేదని భార్యాభర్తలలో ఒకరికి వచ్చి ఒకరికి కార్డు రాణి వందనాలు పెన్షనర్లు మనోవేదనకు గురి అవుతున్నారని ఉద్యోగుల హెల్త్ కార్డులకు ఇచ్చిన ఎడిట్ ఆప్షన్ పెన్షనర్లకు ఇవ్వటంలో విపరీత జాప్యం హెల్త్ కార్డు వచ్చినప్పటికీ వైద్యం చేయని అధికారులు హెల్త్ కార్డు అప్లోడ్ చేయటానికి పెన్షన్ పేపర్ కావాలనడం ఇవన్నీ వయోవృద్ధులైన పెన్షనర్ల పట్ల ప్రభుత్వం వివక్షగా పెన్షనర్లు భావిస్తున్నారని ఎప్పటికైనా హెల్త్ కార్డులు వైద్య సమస్యల గురించి పెన్షనర్ల సంఘాలతో సమావేశం నిర్వహించి పరిష్కరించాలని ఎస్టీబీపీటి జిల్లా అధ్యక్షులు పరిస పుల్లయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశం ముందుగా ఇటీవల మరణించిన పెన్షనర్లు ప్రముఖులకు సంతాపంగా మౌనం ప్రకటించింది సమావేశంలో నూతనంగా విశ్రాంత ప్రిన్సిపాల్ సారాబు శ్రీనివాసరావు విశ్రాంత అధ్యాపకులు ఉప్పల శ్రీనివాసరావు విశ్రాంతి ఉపాధ్యాయులు కొలికిపాక శ్రీదేవి కుర్ర శివ ఎస్టిపిఏటి సభ్యత్వం తీసుకున్నారు. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి వి మేరీ ఏసు పాదం జిల్లా నాయకులు కనపర్తి వెంకటేశ్వర్లు గుర్రాల శ్రీనివాసరావు కృష్ణకుమారి కొలికొండ శరత్ బాబు జల్లా వెంకటేశ్వర్లు బెల్లం రాధాకృష్ణమూర్తి పివిఆర్ కెవి ప్రసాద్ రావు గడ్డూరి కృష్ణారావు ఉడుగు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# 70 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన

**ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**





**భద్రాద్రి జిల్లా అక్టోబర్ 09 ( తొలివార్త ):** బూర్గంపాడు మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం నిర్వహించిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే, తెలంగాణ ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 70 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.1,00,116 చొప్పున మొత్తం రూ.70,08,120 విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ.. పేద కుటుంబాల్లో ఆడబిడ్డల వివాహాలు ఆర్థిక భారంగా మారకుండా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తోందని తెలిపారు. ఈ పథకాలు నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ, ఆడబిడ్డల వివాహాలను గౌరవప్రదంగా నిర్వహించుకునేందుకు ఎంతగానో,దోహదపడుతున్నాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తోందని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి సంక్షేమం, అభివృద్ధిని సమన్వయం చేస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. పేద కుటుంబాల అభ్యున్నతే లక్ష్యంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జములా రెడ్డి, ఎంపీవో రామకృష్ణ, డిప్యూటీ తహసీల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ ఏఈ చారి, మండల హౌసింగ్ ఏఈ ఉదయ్ కిరణ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు పూలపల్లి సుధాకర్ రెడ్డి, వారాల వేణు, స్థానిక సర్పంచ్ మందా నాగరాజు, మహిళా అధ్యక్షురాలు బర్ల నాగమణి, గ్రామపంచాయతీ,ల,సర్పంచులు బాదం వెంకటేశ్వర రెడ్డి, పూనెం సురేందర్, బానోత్ పద్మ, బొర్ర సుభద్ర, తాటి వాణి, తాటి లక్ష్మి, బొల్లి నిరోష, శర్ప నాగమణి, మాజీ ఎంపీపీ కైపు రోసిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, ప్రసాద్, బాదం రమేష్ రెడ్డి, సుశాంత్ రెడ్డి దాసరి సాంబ, భజన ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు. అలాగే వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ అంకిత్‌కు అవార్డు




**భద్రాద్రి జిల్లా అక్టోబర్ 09 ( తొలివార్త ):** సమాచార హక్కు చట్టం అమలులో ఉత్తమ పనితీరు కనబరిచినందుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ అవార్డు అందుకున్నారు. హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో శుక్రవారం నిర్వహించిన రాష్ట్రస్థాయి సమాచార హక్కు వారోత్సవాలు--2026 కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ అంకిత్ ఈ అవార్డును స్వీకరించారు.ప్రభుత్వ పాలనలో,పారదర్శకత,జవాబుదారీతనాన్ని,పెంపొందించడం, పౌరులకు సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించడం,చట్ట, నిబంధనలను సమర్థవంతంగా అమలు చేయడం లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సమాచార హక్కు చట్టం అమలులో ఉత్తమ పనితీరు కనబరిచిన జిల్లాలను గుర్తించి అవార్డులను ప్రదానం చేశారు. సమాచార హక్కు చట్టం ద్వారా పౌరులకు ప్రభుత్వ కార్యకలాపాలకు సంబంధించిన సమాచారాన్ని పొందే హక్కు కల్పించబడింది. ప్రభుత్వ,శాఖలు,పారదర్శకంగా వ్యవహరించడంతో పాటు ప్రజలకు జవాబుదారీగా ఉండేలా చూడటంలో ఈ చట్టం కీలక పాత్ర పోషిస్తుంది. చట్ట నిబంధనల ప్రకారం ప్రజలకు అవసరమైన సమాచారాన్ని అందుబాటులో ఉంచడం ద్వారా ప్రభుత్వ పాలనపై ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించవచ్చు.జిల్లా కలెక్టర్ అంకిత్ నేతృత్వంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యంత్రాంగం ప్రజలకు మెరుగైన పరిపాలనా సేవలు అందించేందుకు, ప్రభుత్వ కార్యక్రమాల అమలులో పారదర్శకతను పాటించేందుకు కృషి చేస్తోంది. ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ సేవలపై ప్రజలకు అవగాహన కల్పించడం, వివిధ శాఖల పనితీరులో జవాబుదారీతనాన్ని పెంపొందించడం వంటి అంశాలకు ప్రాధాన్యతనిస్తూ జిల్లా యంత్రాంగం ముందుకు సాగుతోంది. సమాచార హక్కు చట్టం అమలులో జిల్లాకు లభించిన ఈ అవార్డు ప్రజాకేంద్రిత పాలన, పారదర్శకత, జవాబుదారీతనాన్ని మరింత బలోపేతం చేసేందుకు, ప్రోత్సాహాన్నిస్తుందని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. ప్రభుత్వ పాలనలో పారదర్శకతకు, ప్రాధాన్యతనిస్తూ, సమాచార హక్కు చట్టం ద్వారా ప్రజలకు అవసరమైన సమాచారాన్ని నిబంధనల ప్రకారం అందించడం, ప్రభుత్వ శాఖలు,ప్రజలకు,జవాబుదారీగా వ్యవహరించేలా చూడటం ముఖ్యమని ఆయన తెలిపారు. భవిష్యత్తులోనూ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ, పారదర్శకమైన పరిపాలనను,కొనసాగించేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు.

# పువ్వులను దేవతలుగా పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణకే ప్రత్యేకం కోమటిరెడ్డి లక్ష్మి







**చౌటుప్పల్, అక్టోబర్ 09 ( తొలివార్త ):** పువ్వులను దేవతలుగా భావించి పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణకే ప్రత్యేకమని కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్ పర్సన్ కోమటిరెడ్డి లక్ష్మి అన్నారు.యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలో ట్రినిటీ విద్యా సంస్థల ఆధ్వర్యంలో 30 అడుగుల భారీ బతుకమ్మను ఏర్పాటు చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సతీమణి కోమటిరెడ్డి లక్ష్మి హాజరై విద్యార్థులతో కలిసి ఆడిపాడారు.ఈ సందర్భంగా కోమటిరెడ్డి లక్ష్మి మాట్లాడుతూ.. మహిళలందరూ ఒకచోట చేరి భక్తిశ్రద్ధలతో బతుకమ్మను సెలబ్రేట్ చేసుకోవడం తెలంగాణకే ప్రత్యేకమన్నారు.మన పూర్వీకులు ఇచ్చిన సంస్కృతి సంప్రదాయాలను ఈ తరానికి తెలియజేసేలా బతుకమ్మ వేడుకలు నిర్వహించడం సంతోషకరమన్నారు.ప్రతి ఒక్కరూ దసరా సెలవుల్లో గ్రామాలకు వెళ్లి నానమ్మ, అమ్మమ్మలు చెప్పే ప్రతి విషయాన్ని తెలుసుకోవాలని విద్యార్థినులకు సూచించారు. దేవుడిచ్చిన శక్తితో ఊపిరి ఉన్నంతవరకు కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా సమాజానికి, పేద ప్రజలకు సహాయం చేస్తూనే ఉంటామని పునరుద్ఘాటించారు.ట్రినిటీ విద్యా సంస్థల ప్రిన్సిపాల్ కం డైరెక్టర్ ఉజ్జిని మంజుల మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి,ప్రకృతితో మమేకమైన జీవనానికి ప్రతీక అని అన్నారు. తొమ్మిది రోజుల పాటు రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి ఆడపడుచులు ఆడిపాడటం వెనుక ఆరోగ్య రహస్యాలు,కుటుంబ బంధాలు,ఐక్యత దాగి ఉన్నాయని తెలిపారు.ఇలాంటి వేడుకల ద్వారా విద్యార్థుల్లో మన సంస్కృతిపై మమకారం,ప్రకృతిని కాపాడుకోవాలనే స్పృహ పెరుగుతుందని పేర్కొన్నారు.ఈ బతుకమ్మ వేడుకల్లో చౌటుప్పల్ మున్సిపల్ కౌన్సిలర్ మోగదాల పావని రమేష్ గౌడ్,వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్,పిఎసిఎస్ చైర్మన్ మస్తాన్ బాబు యాదవ్, చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య,వైస్ చైర్మన్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు,పాలకవర్గ మహిళలు,పుర మహిళలు,ముఖ్య నాయకులు,విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల పరిరక్షణ సంస్థ మహిళా గౌరవ అధ్యక్షురాలుగా డాక్టర్ స్వర్ణకుమారి నియామకం

**ఆర్డర్ కాపీని అందుకుంటున్న డాక్టర్ స్వర్ణకుమారి**





HUMAN RIGHTS CONSERVATION COUNCIL OF INDIA
(Human Rights Conservation Council for Social Service & Justice)
మానవ హక్కుల పరిరక్షణ సంస్థ
Singamala Venkata Ramanaiah, Founder & National Chairman

APPOINTMENT LETTER

Name : DR. K. Swarna Kumari
ADHAR NUMBER; Cell : 4537 1756 1161
Sub: Appointment for the post of Honourable chairperson

Dear Sir / Madam,

You are appointed for the post of Honourable chairperson

We are pleased to inform that our organization finds you are eligible for the above mentioned post with Registered ID. 0011
Please be informed that in case of any illegal activities or activities any against this Organization would result in disbanding you from the post as
Per the rules in our organisation the terms of your appointment will be up to ___ 06-09-26 _ from 06-09-27 and basing on the performance and attitude further continuance will beconsidered.
Imp.note.15 days prior notice is mandatory in case of resignation and must handover the HRCCI kit to the Administration. ( ID, Appointment letter ,Booklet logos, any pendingcases records etc.) Failing to handover the kit will be taken legal action as per the law.
We hope to have a long professional relationship with you in the service of Human Rights Organization.

Place :
Date :

S V RAMANAIAH
National Chairman

**ఖమ్మం అక్టోబర్ 09 ( తొలివార్త ):** మానవ హక్కుల పరిరక్షణ సంస్థ ఎస్ఆర్సీసీఐ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు సింగమల వెంకటరమణయ్య ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో రాష్ట్ర వర్కింగ్ చైర్మన్ బెస్త సంధ్యారావు సూచనల మేరకు రాష్ట్ర మహిళా గౌరవ అధ్యక్షురాలుగా ఖమ్మం పట్టణానికి చెందిన ప్రభుత్వ వైద్యులు డాక్టర్ కే స్వర్ణ కుమారుడి నియమిస్తూ శుక్రవారం జాతీయ అధ్యక్షులు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ స్వర్ణ కుమారికి తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల పరిరక్షణ సంస్థ హెచ్ఆర్సీసీఐ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎం బాబురావు నియామక పత్రంతోపాటు ఐడి కార్డు వారికి అందజేసి వారికి శుభాకాంక్షలు తెలిపారు. గత అనేక సంవత్సరాలుగా ప్రముఖ వైద్యురాలుగా పేదల డాక్టర్గా బడుగు బలహీన వర్గాలకు వైద్య రంగంలో తనదైన పాత్ర పోషిస్తూ పేదలకు ఉచిత వైద్యంతో పాటు ఆర్థికంగా వెనుకబడిన వారికి తమదైన సహాయ సహకారాలు వైద్య రంగంలో అందిస్తూ పేరు ప్రఖ్యాకులు పొందుతున్నారు. ఈ నేపథ్యంలో వారు చేస్తున్నటువంటి సేవా కార్యక్రమాలను గుర్తించినటువంటి మానవ హక్కుల పరిరక్షణ సంస్థ ప్రతిభకు పట్టం కట్టినట్లు వారికి తెలంగాణ రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలుగా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా మానవ హక్కుల పరిరక్షణ సంస్థలో రాష్ట్ర గౌర మహిళా అధ్యక్షురాలుగా అవకాశం కల్పించినందుకు జాతి అధ్యక్షులు సింగమల వెంకట రమణయ్య రాష్ట్ర చైర్మన్ డాక్టర్ కిషోర్ కుమార్ తో పాటు రాష్ట్ర కమిటీ కి సంస్థ జాతీయ రాష్ట్ర ముఖ్య కమిటీలకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ పదవితో తమ బాధ్యత మరింత పెరిగిందని సమాజంలో మానవ హక్కుల పరిరక్షణ సంస్థ ద్వారా ప్రజా వైద్యనాలుగా సేవలు అందిస్తున్న తాము మరిన్ని సేవలందించే లక్ష్యంతో ముందుకు సాగుతామని తమకు సహకరించినటువంటి ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. నిరుపేదలకు బడుగు బలహీన వర్గాలకు నిరుపేద విద్యార్థులకు విద్యా వైద్య రంగాలలో తమకున్న శక్తి మేర ఎంతో కొంత సహకారాలు అందిస్తామని రానున్న కాలంలో మరిన్ని సేవా కార్యక్రమాలతో పాటు తమకు కేటాయించినటువంటి పదవులకు వన్నె తెచ్చే విధంగా ముందుకు సాగుతామని స్వర్ణకుమారి తెలియజేశారు.

# బతుకమ్మలతో.. పాఠశాల ప్రాంగణం కళకళ!









**చౌటుప్పల్ అక్టోబర్ 09 ( తొలివార్త ):** తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీకగా నిలుస్తుందని మున్సిపల్ చైర్మన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ అన్నారు.శుక్రవారం చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని కృష్ణవేణి పాఠశాలలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా విద్యార్థినులు వివిధ రకాల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి,ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా పావని రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు,ప్రకృతిపై ప్రేమకు ప్రతీక అని అన్నారు.మన సంస్కృతి,సంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. విద్యార్థి దశ నుంచే పండుగల విశిష్టతను తెలుసుకోవడంతోపాటు, సంప్రదాయాల పట్ల గౌరవం పెంపొందించుకోవాలని సూచించారు.పాఠశాల కరస్పాండెంట్ గుత్తా గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. విద్యతోపాటు విద్యార్థుల్లో సాంస్కృతిక విలువలను పెంపొందించేందుకు ఇలాంటి వేడుకలు నిర్వహిస్తున్నామని తెలిపారు. బతుకమ్మ పండుగ విశిష్టతను విద్యార్థినులకు తెలియజేస్తూ,మన సంప్రదాయాలను కాపాడుకోవాలనే భావనను వారిలో పెంపొందిస్తున్నామన్నారు. విద్యార్థినులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి,పాటలు పాడుతూ వేడుకల్లో సందడి చేశారు.పూలతో అలంకరించిన బతుకమ్మలతో పాఠశాల ప్రాంగణం కళకళలాడింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఉయ్యాల రమేష్ మరియు అధ్యాపక బృందం,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మల్లికార్జున హైస్కూల్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక**

**మారేపల్లి మల్లారెడ్డి మల్లికార్జున విద్యాసంస్థల చైర్మన్**



**చౌటుప్పల్, అక్టోబర్ 09 ( తొలివార్త ):** చౌటుప్పల్ పట్టణంలోని మల్లికార్జున హై స్కూల్ లో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. గురువారం పాఠశాల ప్రధానోపా ధ్యాయులు బత్తుల కన్నయ్య అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా పాఠశాల కరస్పాండెంట్ మారేపల్లి మల్లారెడ్డి, డైరెక్టర్ ధరణి,శ్రావ్య,తేజస్విని హాజరై బతుకమ్మలకు హారతి ఇచ్చి,జ్యోతి వెలిగించి సంబరాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా పాఠశాల వార్షికోత్సవ నిర్వాహకులు మారేపల్లి మల్లారెడ్డి మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీక అని,ఆటపాటలతో ఆడపడుచులందరినీ కలిపే అనాది సంప్రదాయమం అన్నారు.ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తూ ఈ సంవత్సరం మన పాఠశాల కూడా విద్యార్థిని,విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం ఎంతో సంతోషదాయకమని సందర్భంగా ఆయన అన్నారు.విద్యార్థినులు రంగురంగుల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి,సాంప్రదాయ దుస్తులలో ఆటపాటలతో సందడి చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కవిత,ఆనంద్, యాదయ్య,వనిత,ఫౌజియా, పల్లవి శ్రీజ,శ్రీలత,సంతోషి, గౌరి,మౌనిక,రజిత,యాదయ్య,పూజ,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఎంగిలిపూల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపిన

**జనసేన ఎమ్మెల్సీ అభ్యర్థి తెలంగాణ రాష్ట్ర మాజీ హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాస్**



**భద్రాద్రి జిల్లా అక్టోబర్ 09 ( తొలివార్త ):** తెలంగాణ జనసేన పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ అభ్యర్థి గడల శ్రీనివాసరావు మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్ర ప్రజలకి మరియు,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలందరికీ ఎంగిలిపూల బతుకమ్మ, పండుగ, శుభాకాంక్షలు, తెలుపుతున్నట్లు, తెలంగాణ రాష్ట్ర, జనసేన పార్టీ ఆర్గనైజర్,ఎమ్మెల్సీ అభ్యర్థి రాష్ట్ర మాజీ హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాసరావు,పేర్కొన్నారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను రాష్ట్రంలో, తెలంగాణ, ఆడపడుచులు, సంప్రదాయబద్ధంగా, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని, ఆకాంక్షించారు. ప్రకృతిని,పూజిస్తూ, రంగురంగుల తీరొక్క పూలను అందంగా పేర్చి బతుకమ్మను కొలిచే ఈ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ఐక్యతకు ప్రతీక అని, గడల శ్రీనివాస్ తెలిపారు. అదేవిధంగా దసరా నవరాత్రి ఉత్సవాలను ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. అమ్మవారి ఆశీస్సులతో,ప్రతి, కుటుంబంలో, సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.జనసేన ఎమ్మెల్సీ అభ్యర్థి గడల శ్రీనివాస్,మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రజలందరూ బతుకమ్మ పండుగను సంతోషంగా జరుపుకుంటూ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాలని జిల్లా,ప్రజలను,కోరారు.

# శ్రీ సోమనాథ క్షేత్రంలో అఖండ మృత్యుంజయ యాగం



**చౌటుప్పల్, అక్టోబర్ 09 ( తొలివార్త ):** చౌటుప్పల్ లోని శ్రీ సోమనాథ క్షేత్రాన్ని కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్ పర్సన్,ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సతీమణి లక్ష్మి సందర్శించారు.మాస శివరాత్రి సందర్భంగా ఈ క్షేత్రంలో అఖండ మృత్యుంజయ యాగం నిర్వహించిన సందర్భంగా ఆమె మహర్షి విగ్రహానికి హారతి సమర్పించారు.సోమనాథ మహర్షి క్షేత్రం స్థానిక అధ్యక్షుడు బడుగు నరసింహ మాట్లాడుతూ..తపశక్తితో సోమనాథ్ మహర్షి లోక కళ్యాణానికి చేపట్టిన కార్యక్రమాలను వివరించారు.క్షేత్రంలో ప్రతినెలా నిర్వహించే మహా మృత్యుంజయ యాగం,మనోయోగసాధన ఎంతో శక్తివంతమైనవని తెలిపారు.యాగంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,లక్ష్మీ దంపతులు పాల్గొని వారి మనోభీష్టాన్ని నెరవేర్చుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పురపాలక చైర్ పర్సన్ మోగుదాల పావని,వైస్ చైర్మన్ గోశిక వినయ్,క్షేత్ర కమిటీ ప్రతినిధులు ప్రభాకర్,సుభాష్ చంద్ర చారి,రామ్ రెడ్డి,నరసింహ,రవీందర్,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ అభివృద్ధికి ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసిన కృష్ణ సాగర్ సర్పంచ్ తాటి వాణి



**భద్రాద్రి జిల్లా బూర్గంపాడు అక్టోబర్ 09 ( తొలివార్త ):** బూర్గంపాడు మండల పరిధి కృష్ణ సాగర్ గామపంచాయతీలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించి, గ్రామ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని కోరుతూ సర్పంచ్ తాటి వాణి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామంలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా సీతారామ ప్రాజెక్టు కాలువ నీటిని లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా గ్రామంలోని చెరువుకు అనుసంధానం చేయడం, బీటీ రోడ్ల సమస్యల పరిష్కారం, గ్రామంలోని వివిధ ప్రాంతాల్లో సీసీ రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల వంటి అంశాలను వినతిపత్రంలో ప్రస్తావించారు. గ్రామ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు, సాగునీటి అవసరాలను తీర్చేందుకు చెరువుకు నీటిని అందించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను కోరారు. గ్రామంలో రహదారులు, మురుగునీటి పారుదల సమస్యలను పరిష్కరించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. కృష్ణసాగర్ గ్రామపంచాయతీ అభివృద్ధికి అవసరమైన పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టేందుకు సహకరించాలని సర్పంచ్ తాటి వాణి ఎమ్మెల్యేను కోరారు. గ్రామ అభివృద్ధికి సంబంధించిన సమస్యలను ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తాటి వాణి, ఉప సర్పంచ్ భూక్య మోహన్ రావు, బూర్గంపాడు మండల అధ్యక్షులు పూలపల్లి సుధాకర్ రెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు గుర్రం సురేష్, ఆత్మ కమిటీ మెంబర్ బోడ దివ్య, పార్టీ నాయకులు పోడియం సాంబ, ఎడ్ల ఉప్పలయ్య, బాదావత్ లోక్య మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఘనంగా బతుకమ్మ సబురాలు

ఎంగిలిపూల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపిన కాలేజీ ప్రిన్సిపాల్ శేషుబాబు



**భద్రాద్రి జిల్లా అక్టోబర్ 09 ( తొలివార్త ):** అశ్వాపురం మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ముందస్తుగా జరిగిన బతుకమ్మ సంబురాలు.ఈ సందర్భంగా,ముందుగా ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్, విద్యార్థినులకు,మహిళా లెక్చలర్లకు మరియు మండల ప్రజలకు ఎంగిలిపూల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం కాలేజీ విద్యార్థినిలు, మహిళా లెక్చరర్ లు కలిసి తీరొక్క పూలతో రంగు రంగుల బతుకమ్మలు పేర్చి... కాలేజీ ప్రాంగణం లో గౌరమ్మను ప్రతిష్టించి.. ఒక్కొక్క పువ్వేసి చందమామ అంటూ బతుకమ్మ పాటలు పాడి, బతుకమ్మ ఆటలు ఆడారు. కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ ఎన్. శేషుబాబు, లెక్చరర్లు ఉషారాణి, స్పందన, అరుణ ,సునీత రాణి, నాగిని,వీర రాజు,,ఎస్ కె పాషా,రాఘవేంద్ర, రాములు,రవీందర్,సుధాకర్, పృధ్విరాజ్, కాలేజీ విద్యార్థినిలు పాల్గొన్నారు.

## లిటిల్ చాంపియన్స్ స్కూల్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ కరస్పాండెంట్ పిల్లి శ్రీనివాస్



**గుర్రంపోడు అక్టోబర్ 09 ( తొలివార్త ):** గుర్రంపోడు మండల కేంద్రంలోని లిటిల్ చాంపియన్స్ స్కూల్‌లో శుక్రవారం ముందస్తు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థినులు, మహిళలు, ఉపాధ్యాయినులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ పాటలు పాడుతూ ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పిల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీక అని, రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు నిలయమని అన్నారు. విద్యార్థులకు మన సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో పాఠశాలలో ముందస్తుగా బతుకమ్మ వేడుకలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ రొండి వెంకన్న, ఇన్‌చార్జి కదారి స్వామి, విజయ్‌తో పాటు ఉపాధ్యాయులు బండారు ఉపేందర్, రాజు, హరీష్, సుమన్, పరిమళ, చంద్రకళ, షబానా, సోనాలి, శిల్ప, అఖిల, తపస్విని, సుబి, నైసి, లోరా థామస్, నీలిమ, దివ్య తదితరులు పాల్గొన్నారు.

## గీతాంజలి విద్యాలయం లో ముందస్తు బతుకమ్మ వేడుకలు



**శాలిగౌరారం, అక్టోబర్ 09 ( తొలివార్త ):** మండల కేంద్రంలోని గీతాంజలి విద్యాలయం లో ముందస్తుగా బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు.శనివారం నుంచి దసరా సెలవుల నేపథ్యంలో శుక్రవారం ఈ బతుకమ్మ వేడుక నిర్వహించారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ దొంతూరి పరమేశ్వర్ మాట్లాడుతూ తెలంగాణ సాంప్రదాయం ఆడపడుచుల పండుగలా భావించే బతుకమ్మ పండుగను మహిళా సోదరీమణులు భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలని సూచించారు.పాఠశాలలో బతుకమ్మ వేడుకలు నిర్వహించి చిన్నారుల తో ఆడి పాడి పిల్లలలో నూతన ఉత్సాహాన్ని నింపారు.ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ ప్రభంజన్,ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొ.వి.బాలకిష్టారెడ్డిని

### కలిసిన బిఆర్ఎస్వి మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు నలపరాజు రమేష్



**మునుగోడు, అక్టోబర్ 09 ( తొలివార్త ):** తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొ.డాక్టర్ వి.బాలకిష్టారెడ్డిని బిఆర్ఎస్వి మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు నలపరాజు రమేష్ కలిసి విద్యార్థుల సమస్యలపై వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలైన ఫీజు రీయింబర్స్‌మెంట్,స్కాలర్‌షిప్ పెండింగ్,ప్రైవేట్ కళాశాలల అధిక ఫీజుల వసూలు,ప్రభుత్వ కళాశాలల్లో మౌలిక వసతుల కొరత,అధ్యాపకుల కొరత,పరీక్షలు–ఫలితాల్లో జాప్యం,ఉపాధి అవకాశాల కొరత వంటి అంశాలను చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు.ముఖ్యంగా ఫీజు రీయింబర్స్‌మెంట్ రాలేదనే కారణంతో కొన్ని కళాశాలల యాజమాన్యాలు విద్యార్థుల ఒరిజినల్ సర్టిఫికెట్లను ఇవ్వకుండా వేధిస్తున్నాయని దీని వల్ల విద్యార్థులు పై చదువులకు,ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోలేక తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు.కావున ఫీజుతో సంబంధం లేకుండా తక్షణమే విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.విద్యార్థుల సమస్యలపై సానుకూలంగా స్పందించిన చైర్మన్ బాలకిష్టారెడ్డి,త్వరలోనే పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు నలపరాజు రమేష్ తెలిపారు.

## ఘనంగా గణేశ్వరం పాఠశాలలో బతుకమ్మ వేడుకలు.



**రఘునాథపాలెం అక్టోబర్ 09 ( తొలివార్త ):** గణేశ్వరం పాఠశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థులు అంగన్వాడి సిబ్బంది ఫ్రీ ప్రైమరీ స్కూల్ సిబ్బంది వంట ఏజెన్సీ ఉపాధ్యాయులు కలిసి ఎంతో ఉత్సాహంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశ్రాంతి ఉపాధ్యాయుడు లేడి బోయిన గోపాల్ రావు హాజరై పిల్లలతో కలిసి బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ రఫిక్ భాష వెంకటేశ్వరరావు మజీహర్ విజయలక్ష్మి కౌసల్య రాధా ప్రియాంక సోమ్లీ జ్యోతి అరుణ నాగలక్ష్మి లక్ష్మి పాల్గొని ఆటపాటలతో బతుకమ్మ కార్యక్రమాన్ని నిర్వహించారు. పిల్లలు చాలా సంతోషకరమైన వాతావరణంలో బతుకమ్మ పాటలు పాడుతూ కోలాటం వేస్తూ నృత్యం చేస్తూ ఆనందంగా బతకమును ఊరి పక్కన ఉన్న నీటిలో వదిలిపెట్టారు. సాంప్రదాయబద్ధంగా గత ఏడు సంవత్సరాల నుండి గణేష్ రావు పాఠశాల నిర్మించడం ప్రజలకు ఆనందం కలిగించిందని, వచ్చే సంవత్సరం కూడా ఇలాగే నిర్వహించాలని విశ్రాంతి ఉపాధ్యాయుడు గోపాల్ రావు అన్నారు. బతుకమ్మ ఆడిన అనంతరం పిల్లలకు పులిహోర ప్రసాదాన్ని పంచారు.

## నాగార్జున పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు..







**నూతనకల్, అక్టోబర్ 09 ( తొలివార్త ):** మండల కేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు రంగురంగుల పువ్వులతో బతుకమ్మను పేర్చి గౌరీ మాతను నెలకొల్పి పాఠశాల ప్రాంగణంలో కొలువు తీర్చి బతుకమ్మ పాటలు పాడుతూ, ఉయ్యాలలు ఊగుతూ, నృత్యాలు చేస్తూ చేసిన ప్రదర్శనలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని, విద్యార్థులకు మన సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేయడంతో పాటు గౌరవభావాలు పెంపొందించే దిశగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మారగాని విజయలక్ష్మి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గుర్రం యాదగిరి గౌడ్,మొగుళ్ల వెంకటనారాయణ,బిక్కి రామన్న,మహమ్మద్ మతిన్, నల్లగొండ వెంకట్,సౌమ్య, ప్రియాంక,రాజేశ్వరి,హేమలత, సునీత,యాస్మిన్,శ్వేత, ప్రియాంక,పావని,స్వప్న, సంధ్య,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# పట్టణ గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి పనులు కల్పించాలి

కేంద్ర ప్రభుత్వం వెంటనే రెండు లక్షల కోట్ల ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలి.

రేషన్ షాపుల ద్వారా 14 రకాల నిత్యవసర సరుకులు అందించాలి.

వైరా మున్సిపల్ కార్యాలయం ముందు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ధర్నా.





**వైరా అక్టోబర్ 09 ( తొలివార్త ):** నేడు దేశవ్యాప్తంగా తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఉన్నందున పట్టణ గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ కూలీలు పేద ప్రజలకు పనులు దొరక్క తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారికి పని కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ డిమాండ్ చేశారు. శుక్రవారం వ్యవసాయ కార్మిక సంఘం వైరా పట్టణ రూరల్ కమిటీ ఆధ్వర్యంలో వైరా మున్సిపాలిటీ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా మెరుగు సత్యనారాయణ మాట్లాడుతూ వ్యవసాయంపై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్న కూలీల పరిస్థితి మరింత దుర్భరంగా తయారవుతుందని లక్షలాది మంది వ్యవసాయ కూలీలు ప్రధానంగా వ్యవసాయం ఉపాధి హామీ పని ద్వారా రెక్కల కష్టంతో జీవనం కొనసాగిస్తున్నారని రోజువారి కూలీలతో జీవనం కొనసాగిస్తున్న వ్యవసాయ కార్మికులకు రోజు పనులు దొరక్క కరువు బారిన పడి బలి అవుతున్నారని అన్నారు. మరోవైపు నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి కొనలేక తినలేక జబ్బుల బారిన పడి మరణిస్తున్నారని ఆదుకోవాల్సిన కేంద్ర ప్రభుత్వం చట్టంగా ఉన్న మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ రద్దుచేసి వివిజీ రాంజీ బిల్లు అమల్లోకి తెచ్చి రాష్ట్ర ప్రభుత్వం 40% భరించాలి కేంద్రం 60% భరిస్తుందని నిబంధన పెట్టడం వల్ల రాష్ట్ర ప్రభుత్వాలు భారం మోయలేక పనులు చూపించడానికి ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కరువు పరిస్థితులు ఎదుర్కోవటానికి కేంద్ర ప్రభుత్వం రెండు లక్షల కోట్లు కేటాయించి ప్రతి పేద కుటుంబానికి రెండు వందల రోజులు పని కల్పించి రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించకపోతే నవంబర్ ఆరో తారీకు హైదరాబాద్ సిఆర్డి కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. రెండు పూటలా ఫోటో పద్ధతి రద్దు చేయాలని కొలతల పద్ధతి రద్దు చేయాలని పాత పద్ధతిలోని మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి పథకంలో పనిచేస్తున్న సిబ్బందికి నెలకు 26 వేల రూపాయలు జీతం ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు. పేదలకు రేషన్ షాప్ ద్వారా నిత్యవసర వస్తువులు 14 రకాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. సంగం డివిజన్ అధ్యక్షులు తాళ్లపల్లి కృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయకుండా వ్యవసాయ కూలీలను మోసం చేస్తుందని వెంటనే ఇచ్చిన హామీల అమలు చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కూలీల సంవత్సరానికి ఇందరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద 12 వేల రూపాయలు ఇస్తామని హామీ అమలు చేయలేదని అన్నారు. ప్రమాద సమయాలలో ప్రమాద బీమా రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని అన్నారు. అనంతరం మున్సిపాలిటీ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు సుంకర సుధాకర్ వ్యవసాయ కార్మిక సంఘం వైరా మండల కార్యదర్శి తూము సుధాకర్ వైరా పట్టణ అధ్యక్షుడు తాటి ఏసు 5వ వైరా డివిజన్ కార్యదర్శి గుడిమెట్ల రజిత డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు షేక్ నాగుల్ పాషా తెలంగాణ రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం ఐద్వానాయకులు పైడిపల్లి సాంబశివరావు హరి వెంకటేశ్వరరావు కొంగర సుధాకర్ కామినేని రవి తోటా కృష్ణవేణి కాంసాని మల్లికాంబ చావ కళావతి కారుమంచి జయరావు బోయినపల్లి శ్రీనివాసరావు ఓర్సు సీతారాములు వల్లప్ప కొండలు దేవుళ్ళ కృష్ణ గరిడేపల్లి సుబ్బారావు ముత్తమాల విజయరాజు ఎనమద్ది రామకృష్ణ బలమాల యోహాను కే సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# వైరా మార్కెట్లో పెసల కొనుగోలు వెంటనే ప్రారంభించాలి

ఐదు రోజుల క్రితం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే.

కొనుగోలు చేపట్టని అధికారులు ఇబ్బందులు పడుతున్నారు రైతులు.

కొనుగోలు కేంద్రం సందర్శించిన తెలంగాణ రైతు సంఘం.



**వైరా అక్టోబర్ 09 ( తొలివార్త ):** వైరా మార్కెట్లో పెసలు కొనుగోలు కేంద్రాన్ని ఐదు రోజుల క్రితం వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ప్రారంభించిన ఐదు రోజులుగా మార్క్ ఫెయిడ్ అధికారులకు పెసలు కొనుగోలు ప్రారంభించకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలంగాణ రైతు సంఘం వైరా డివిజన్ అధ్యక్షులు తాళ్లపల్లి కృష్ణ వైరా పట్టణ కార్యదర్శి కొంగర సుధాకర్ అన్నారు. రైతుల నుంచి పెసలు కొనుగోలు చేసి ఆదుకోవలసిన అధికారులు జాబ్ పని చేయటం వల్ల రైతులు తమ పంటను అమ్ముకోవటానికి రోజుల తరబడి మార్కెట్లోనే పడిగాపులు కాయాల్సిన పరిస్థితి ఏర్పడడంతో శుక్రవారం తెలంగాణ రైతు సంఘం వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వైరా మార్కెట్లోని పెసలు కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ ఎల్ఈఓ ప్రభావంతో ప్రత్యామ్నాయ పంటలు వేయాలని ప్రభుత్వ సూచనతో ఎన్నో వ్యాయాయ ప్రయాసలకు ఓచి పెసలు పంటను సాగు చేశామని విత్తనాలు ఎరువులు పురుగుమందుల ఖర్చులు పెరిగినప్పటికీ వాతావరణ పరిస్థితులను తట్టుకొని పంటలు కాపాడుకొని మార్కెట్కు తీసుకువచ్చామని తీరా కొనుగోలు కేంద్రానికి వచ్చిన తర్వాత కొనుగోలు ప్రారంభించకపోవడంతో కష్టానికి తగిన ఫలితం దక్కలేదని పరిస్థితి నెలకొందని, పంటను అమ్ముకోవడానికి వచ్చిన రైతులు పగలు రాత్రి తేడా లేకుండా కేంద్రం వద్దే వేచి ఉండాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం వైరా డివిజన్ అధ్యక్షుడు తాళ్లపల్లి కృష్ణ వైరా పట్టణ కార్యదర్శి కొంగర సుధాకర్ మాట్లాడుతూ పంటను మార్కెట్లో ఉంచుకొని రోజుల తరబడి వేచి ఉండటంతో రైతులకు అదన ప్రమాణ ఖర్చులు ఇతర వ్యాయాల భారంగా మారుతున్నాయని వ్యవసాయ పెట్టుబడుల కోసం అప్పులు చేసిన రైతులకు కొనుగోలులో జాంపియన్ కారణంగా వారి ఆర్థిక ఇబ్బందులు మరింత పెరుగుతాయని ప్రవేట్ వ్యాపారులకు తక్కువ ధరకు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడంతోనే ప్రభుత్వ అభాధ్యత పూర్తయినట్లు కాదని ఎటువంటి కోరీలు లేకుండా రైతుల నుంచి పంటను సకాలంలో కొనుగోలు చేసే వారికి న్యాయం చేయాలని కోరారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర రైతులకు అందినప్పుడే కొనుగోలు కేంద్రాల అసలు లక్ష్యం నెరవేరుతుందని రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడం ప్రభుత్వ బాధ్యతని రైతులను ఇబ్బందులకు గురి చేయకుండానే వెంటనే పెసలు కొనుగోలు ప్రారంభించి కేంద్రానికి పంట తీసుకొచ్చిన రైతులందరి నుంచి సకాలంలో కొనుగోలు చేపట్టాలని సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ సుంకర సుధాకర్ తూము సుధాకర్ హరి వెంకటేశ్వరరావు కామినేని రవి బోయినపల్లి శ్రీనివాసరావు నర్వనేని సత్యనారాయణ గుడిమెట్ల రజిత గుడిమెట్ల మోహన్ రావు యనమద్ది రామకృష్ణ వేల్పుల రాములు తాటి ఏసు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ కార్మికులకు కనీస వేతనం 26000, వేలు ప్రభుత్వం అందించాలి

ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు





**భద్రాద్రి జిల్లా అక్టోబర్ 09 ( తొలివార్త ):** పాల్వంచ మండలంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మండల స్థాయి మహాసభ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని కొత్తగూడెం నియోజకవర్గం శాసనసభ్యులు కూనంనేని, సాంబశివరావు మాట్లాడుతూ,గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు అమలుకు కృషి. చేస్తానని తెలిపారు అదే విధంగా,ఏళ్లు గడుస్తున్నా ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాల కల్పించకపోవడం సిగ్గుచేటు.కార్మికులకు నష్టం కలిగించే జీవో 51 రద్దుకు అసెంబ్లీలో ప్రస్తావిస్తా.కార్మికుల న్యాయమైన హక్కుల సాధన కోసం సమిష్టిగా పోరాడాలి,ఇందిరమ్మ ఇళ్ల ప్రత్యేక కోటా కోసం ప్రభుత్వం పై ఒత్తిడి తెస్తా.సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తెలిపారు. పాల్వంచ మండలంలో గ్రామ పంచాయతీల్లో నిరంతరం సేవలందిస్తున్న కార్మికుల న్యాయమైన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తానని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు హామీ ఇచ్చారు. పాల్వంచ పట్టణంలోని సీఆర్ భవన్‌లో శుక్రవారం ఏఐటీయూసీ అనుబంధ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ పాల్వంచ మండల స్థాయి మహాసభ జరిగింది. ఈ మహాసభకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కార్మికులకు కనీస వేతనం నెలకు రూ.26 వేలు ఇవ్వాలని, పని భద్రత కల్పించాలని, అలాగే జీవో నంబర్ 60 ప్రకారం వేతనాలు అమలు చేయాలని కార్మికులు కోరుతున్నారని ఆయన పేర్కొన్నారు. కార్మికులకు నష్టం కలిగించే జీవో నంబర్ 51 (మల్టీపర్పస్ విధానం) రద్దు అంశంపై అసెంబ్లీలో గళమెత్తుతానని చెప్పారు. కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించడం, ఉద్యోగ భద్రతతో పాటు రూ.10 లక్షల ఇన్సూరెన్స్ భరోసా, యూనిఫాంలు, శానిటైజర్ కిట్లు అందించేలా సంబంధిత శాఖ మంత్రి, ఉన్నతాధికారులతో చర్చిస్తానని తెలిపారు. సొంత ఇల్లు లేని అర్హులైన పంచాయతీ కార్మికులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరుకు ప్రత్యేక కేటాయింపు జరిగేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తానని ఆయన స్పష్టం చేశారు. కార్మికులు ఎదుర్కొంటున్న ప్రతీ సమస్యను పరిష్కరించేందుకు తనవంతుగా పూర్తిస్థాయిలో ప్రయత్నిస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, ఏఐటీయుసి రాష్ట్ర కార్యదర్శి నరాటి ప్రసాద్, బికేయంయు జిల్లా అధ్యక్షులు వీసంశెట్టి పూర్ణచంద్రరావు, ఏఐటియుసి జిల్లా నాయకులు యూసుఫ్, అన్నారపు వెంకటేశ్వర్లు నిమ్మల రాంబాబు ఇట్టి వెంకట్రావు, యూనియన్ నాయకులు లంబా నాయక్, బాలకృష్ణ, శ్రీనివాస్, రామకృష్ణ, శ్రీను, లెనిన్, మమత, వినయ్, రామనాథం, రవి, దుర్గా, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అల్లి కనకమ్మ దశదిన కర్మలో పాల్గొని చిత్రపటానికి ఘన నివాళులర్పించిన

ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్



**భద్రాద్రి జిల్లా అక్టోబర్ 09 ( తొలివార్త ):** స్వర్గీయ అల్లి కనకమ్మ జీవితాన్ని ప్రతి ఒక్కరు స్పూర్తిగా తీసుకోవాలి స్వర్గీయ అల్లి కనకమ్మ దశదిన కర్మలో పాల్గొని ఆమె చిత్రపటానికి ఘన నివాళు లర్పించిన కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్, ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, మాట్లాడుతూ,స్వర్గీయ అల్లికనకమ్మ కుటుంబంతో తమకు 40 ఏండ్ల కమ్యూనిస్టు పార్టీ అనుబంధం ఉన్నదని వారి భర్త స్వర్గీయ అల్లి ఎల్లయ్యతో పాటు నలుగురు కుమారులు,అల్లి మల్లయ్య, అల్లి హనుమంతు, అల్లి శంకర్ ,అల్లి రాఘవులు వీరందరూ కూడా కరుడుగట్టిన కమ్యూనిస్టు వాదులని తాను రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన గెలుపులో ఈ కుటుంబం కృషి ఎంతో ఉన్నదని ఉద్ఘాటించారు.శుక్రవారం నాడు స్వర్గీయ అల్లి కనకమ్మ దశదినకర్మ సందర్భంగా ప్యూన్ బస్తీలోని వారి స్వగృహంలో ఏర్పాటు చేసిన సంతాప సభలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ముఖ్యఅతిథిగా పాల్గొని స్వర్గీయ అల్లి కనకమ్మ గుణగణాలను ఆ కుటుంబంతో ను మరియు ప్యూన్ బస్తీతో తమకున్న అనుబంధాన్ని పంచుకున్నారు.చివరగా కళాకారుల గురించి మాట్లాడుతూ మిమిక్రీ రమేష్, అల్లి శంకర్ ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్, కలవల రాందాస్, మారపాక కృష్ణస్వామి, తాండూరు ధనరాజ్,వీరంతా గొప్ప కళాకారులని తన యొక్క,విజయం వెనుక వీరి,కృషి,ఎంతో, ఉన్నదని,అందుకు కృతజ్ఞతలు "కళాభారతి" కళాకారుల భవన నిర్మాణాన్ని తప్పకుండా ఏర్పాటు చేస్తానని, వృద్ధ కళాకారులకు మరియు నిరుద్యోగ కళాకారులకు తప్పకుండా పెన్షన్స్ మంజూరు చేయిస్తానని అందరి హర్షధ్వానాల మధ్య ప్రకటించారు.అభ్యుదయ కళా సేవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సంగీత కన్నీటి నివాళి అందరిని అలరించింది. ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ స్వీయ రచనలో అపరబాలు అల్లి శంకర్ ఆలపించిన మనల విడిచిపోయనే అనే గీతం, ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ స్వీయ రచనలో గానం చేసిన వీడనాడి పోయితివా అనే గీతం, స్వర సంగీత విద్వాన్ కలవల రాందాస్ ఆలపించిన జానే కహా గయే ఓదిన్ మన గీతాలు మరియు ధ్వని అనుకరణ చక్రవర్తి జల్లారపు రమేష్ అందించిన మిమిక్రీ మరియు గీతాలు అందరినీ కంటతడి పెట్టించాయి.ఈ అల్లి కనకమ్మ దశదినకర్మ స్మృత్యంజలి ముఖ్య అతిథులుగా కార్యక్రమంలో పాల్గొన్న కొత్తగూడెం నియోజకవర్గం ఎమ్మెల్యే,కూనంనేని, సాంబశివరావు, సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, ఒకటవ టౌన్ నూతన సీఐ జితేందర్ ప్రముఖ డాక్టర్,అల్లూరి,నాగరాజు ,అపరబాలు అల్లి శంకర్, ఆచార్య డాక్టర్ మద్దెల శివ కుమార్,పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాదు నుండి ప్రత్యేకంగా విచ్చేసిన అంతర్జాతీయ మిమిక్రీ ధ్వని అనుకరణ చక్రవర్తి జల్లారపు రమేష్, సినీ నటులు తాండూర్ ధనరాజ్,ప్రముఖ సినీ కొరియోగ్రాఫర్ వెంకట రాముడు,బీసీ సంఘం నాయకులు కురిమెళ్ళ శంకర్,కార్పొరేటర్లు తలుగు అనిల్ కుమార్, కనుకుంట్ల శ్రీను( కేకే), ప్రముఖ న్యాయవాది మారపాక రమేష్ ,జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అంతోటి పాల్, టిఎంఆర్పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుండా రమేష్, భూపతి అశోక్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ ఆరిఫ్ ఖాన్,ప్రముఖ కళాకారులు ప్రముఖ సంగీత దర్శకులు అపర ఇళయరాజా మారపాక కృష్ణస్వామి, స్వర సంగీత విద్వాన్ కలవల రాందాస్, ప్రముఖ సీనియర్ కీబోర్డు ప్లేయర్ సిహెచ్ జాన్ రత్నం, మరియు తదితరులు పాల్గొన్నారు.

# అల్లాపురంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

బతుకమ్మ వేడుకలు

సర్పంచ్ టేకుల మంజుల దిలీప్ రెడ్డి





**చౌటుప్పల్, అక్టోబర్ 09 ( తొలివార్త ):** చౌటుప్పల్ మండలం అల్లాపురం గ్రామంలో సర్పంచ్ టేకుల మంజుల దిలీప్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బోయిని లింగస్వామి,వార్డు సభ్యులు ఎంజాల లింగస్వామి,ఎంజాల అమృత,జీపీఓ కుమారస్వామి,గ్రామ కార్యదర్శి సురేష్,అంగన్‌వాడీ టీచర్ అమృత,ఆశా వర్కర్ దివ్యశ్రీ,వివోఏ రేణ,మహిళా సంఘాల నాయకులు కొలను పూలమ్మ,తదితర మహిళలు,గ్రామస్తులు పాల్గొన్నారు. అనంతరం ప్రాథమిక పాఠశాలలో తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలలో భాగమైన బతుకమ్మ పండుగ వేడుకల్లో సర్పంచ్ పాల్గొన్నారు. విద్యార్థులతో కలిసి బతుకమ్మ వేడుకలను జరుపుకున్నారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, పిల్లలతో కలిసి భోజనం చేశారు.

తొలివార్త

శనివారం 10 -10 - 2026

# అదరగొట్టిన టీసీఎస్ ఫలితాలు.. ఒక్కో షేరుకు రూ.12 డివిడెండ్..!




దేశంలో అతిపెద్ద ఐటీ సేవల సంస్థ అయిన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) 2026-27 ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికం ఫలితాలను ప్రకటించింది. కంపెనీ రూ. 13,884 కోట్ల నికర లాభాన్ని నివేదించింది. ఇది 2026 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలోని రూ. 12,075 కోట్ల లాభంతో పోలిస్తే 14.9 శాతం అధికం. కంపెనీ ఆదాయం నివేదిత గణాంకాల ప్రకారం రెండో త్రైమాసికంలో 11.2 శాతం వృద్ధితో రూ. 73,188 కోట్లకు చేరింది. గతేడాది ఇదే కాలంలో ఇది రూ. 65,799 కోట్లుగా ఉంది. త్రైమాసిక ప్రాతిపదికన చూస్తే, నికర లాభం 4 శాతం పెరిగింది. ఆదాయం, లాభం విషయంలో కంపెనీ పనితీరు అంచనాలను అధిగమించింది.ప్రపంచ అనిశ్చితి, ఏఐ ఆధారిత మార్పుల కారణంగా ఈ త్రైమాసికంలో ఫలితాలు అంచనాలను అందుకోలేదని భావించారు. కంపెనీ పనితీరు అంచనాలకు మించి ఉంది. ముఖ్యంగా కంపెనీ తన ఏఐ ఆదాయంలో కూడా వృద్ధిని చూసింది. వార్షిక ఏఐ ఆదాయం $3.1 బిలియన్లుగా ఉంది. ఇది మొత్తం ఆదాయంలో 10 శాతాన్ని దాటింది. 27 మొదటి త్రైమాసికంలో టీసీఎస్ వార్షిక ఏఐ ఆదాయం $2.6 బిలియన్లుగా నమోదైంది. రెండో త్రైమాసికంలో ఆర్డర్ బుక్ యొక్క మొత్తం కాంట్రాక్ట్ విలువ $9 బిలియన్లుగా ఉంది. మొదటి త్రైమాసికంలో, $9.5 బిలియన్లుగా ఉంది. ఏడాదిలో 30 శాతం పడిపోయి ఐటీసీ షేర్లు.. గురువారం ఒక్క రోజు 4 శాతం డౌన్..! 26 రెండో త్రైమాసికంలో టీసీఎస్ $10 బిలియన్ల విలువైన ఒప్పందాలపై సంతకాలు చేసింది. తమ అన్ని అంతర్జాతీయ మార్కెట్లలో, చాలా పరిశ్రమ విభాగాలలో సాధించిన విస్తృత వృద్ధి పట్ల మేము సంతోషంగా ఉన్నామని ముఖ్య కార్యనిర్వహణాధికారి, మేనేజింగ్ డైరెక్టర్ అయిన కె. కృతివాసన్ అన్నారు. ఈ త్రైమాసికంలో మేము పోర్షే, బెస్ట్ బైలతో రెండు ప్రత్యేకమైన ఒప్పందాలను ప్రకటించామన్నారు. కంపెనీ రెండవ త్రైమాసికంలో, దాని ప్రధాన మార్కెట్లన్నింటిలో వృద్ధి కనిబరిచింది. ఈ ఫలితాలలో సానుకూల అంశం ఏమిటంటే, అంతర్జాతీయ మార్కెట్లలో వృద్ధి నమోదవ్వడం. ఇక్కడ ఆదాయం 1.2 శాతం పెరిగింది. వివిధ రంగాల పరంగా చూస్తే, కంపెనీ అన్ని విభాగాలలో వృద్ధిని సాధించింది. అత్యధిక ఆదాయాన్ని అందించే విభాగం గతేడాదితో పోలిస్తే 3.9 శాతం, త్రైమాసికంతో పోలిస్తే 2.5 శాతం వృద్ధిని సాధించింది. కంపెనీకి అతిపెద్ద భౌగోళిక ప్రాంతమైన యూఎస్, గతేడాదితో పోలిస్తే 1.5 శాతం వృద్ధిని సాధించగా, త్రైమాసికంతో పోలిస్తే 0.4 శాతం వృద్ధితో దాదాపు స్థిరంగా ఉంది. కాంటినెంటల్ యూరప్ గతేడాదితో పోలిస్తే 3.3 శాతం వృద్ధిని సాధించగా, యూకే 4.5 శాతం వృద్ధిని సాధించింది. టీసీఎస్ త్రైమాసిక ఫలితాలతో పాటు ఒక్కో షేరుకు రూ.12 డివిడెండ్ ప్రకటించింది. డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

# రైట్స్ ఇష్యూతో రూ.1000 కోట్ల నిధులు సమీకరించనున్న ఓలా.. డిస్కౌంట్?లో షేర్లు ఆఫర్..!




రైట్స్ ఇష్యూ ద్వారా రూ.1,000 కోట్ల నిధుల సమీకరణకు ఓలా ఎలక్ట్రిక్ మొబిలిటీ కంపెనీ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు ఆమోదం తెలిపింది. సెప్టెంబర్ 28, 2026న జరిగిన కంపెనీ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల సమావేశంలో, గరిష్ఠంగా రూ.1,000 కోట్ల విలువైన పాక్షికంగా చెల్లించిన ఈక్విటీ షేర్లను ('రైట్స్ ఈక్విటీ షేర్లు') రైట్స్ ఇష్యూ ద్వారా జారీ చేయడానికి ఆమోదం లభించింది. ఇందులో భాగంగా అక్టోబర్ 7న కంపెనీ నియంత్రణ సంస్థకు నివేదిక సమర్పించింది. మొత్తం రూ.999.74 కోట్ల విలువైన 37.03 కోట్ల పాక్షికంగా చెల్లించిన ఈక్విటీ షేర్ల రైట్స్ ఇష్యూ నిబంధనలకు బోర్డు ఆమోదం తెలిపింది. ఒక్కో షేరుకు రూ.27 ధర (ఇందులో రూ.17 ప్రీమియం కలిసి ఉంది) నిర్ణయించారు. భవిష్ అగర్వాల్ నేతృత్వంలోని ఈ సంస్థ, రైట్స్ ఎంటైటిల్‌మెంట్ (హక్కుల అర్హత) పొందడానికి అర్హులైన వాటాదారులను నిర్ణయించడానికి అక్టోబర్ 13, 2026ను 'రికార్డ్ తేదీ'గా నిర్ణయించింది. ఈ ఇష్యూ అక్టోబర్ 22న ప్రారంభమై అక్టోబర్ 30, 2026న ముగుస్తుంది. అలాగే, రైట్స్ ఎంటైటిల్‌మెంట్లను మార్కెట్ ద్వారా బదిలీ చేయడానికి అక్టోబర్ 26, 2026, సోమవారం వరకు అవకాశం ఉంటుందని సంస్థ తెలిపింది. రికార్డ్ తేదీ (అక్టోబర్ 13, 2026) నాటికి పూర్తి చెల్లింపు జరిగిన ఈక్విటీ షేర్లను కలిగి ఉన్న అర్హులైన వాటాదారులకు, ప్రతి 25 షేర్లకు 2 రైట్స్ ఈక్విటీ షేర్ల చొప్పున కేటాయింపు నిష్పత్తిని బోర్డు నిర్ణయించింది. స్టాక్ మార్కెట్ క్లోజింగ్ బెల్.. చివరి క్షణాల్లో భారీగా పతనమైన సూచీలు.. నష్టం రూ. 4.31 లక్షల కోట్లు పైమాటే.. ఫ్రాక్షనల్ ఎంటైటిల్‌మెంట్ల వివరాలతో సహా రైట్స్ ఇష్యూకు సంబంధించిన ఇతర నిబంధనలు 'లెటర్ ఆఫ్ ఆఫర్'లో పొందుపరిచారు. ఆర్థిక సంవత్సరం 2026-27 మొదటి త్రైమాసికంలో ఈ ఈవీ తయారీ సంస్థ ఏకీకృత నికర నష్టం రూ.336 కోట్లకు తగ్గింది. అంతకుముందు ఏడాది ఇదే కాలంలో ఈ నష్టం రూ.428 కోట్లుగా ఉండేది. క్రమ పద్ధతిలో చూస్తే, ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికంలో నమోదైన రూ.500 కోట్ల నికర నష్టం నుంచి, కంపెనీ నికర నష్టాలు జూన్ త్రైమాసిక స్థాయిలకు తగ్గాయి. సమీక్షా కాలంలో ఓలా ప్రధాన కార్యకలాపాల ద్వారా వచ్చిన ఆదాయం ఏడాది క్రితం ఇదే కాలంలో ఉన్న రూ.828 కోట్లతో పోలిస్తే 45% తగ్గి రూ.455 కోట్లకు చేరింది. అలాగే ఓలా ఎలక్ట్రిక్ మొత్తం వ్యయాలు ఏడాది క్రితం ఇదే కాలంలో ఉన్న రూ.1,065 కోట్ల నుంచి 42% తగ్గి మొదటి త్రైమాసికంలో రూ.620 కోట్లకు పరిమితమైంది. బుధవారం నాడు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో ఓలా ఎలక్ట్రిక్ షేర్లు 1% పెరిగి ఒక్కొక్కటి రూ.36.32 వద్ద ముగిశాయి. ఈ ఏడాది ప్రారంభం నుంచి ఓలా ఎలక్ట్రిక్ మొబిలిటీ షేర్లు 3% పైగా తగ్గాయి. గత నెల రోజుల్లో ఈ స్టాక్ 4% నష్టపోగా, ఆరు నెలల కాలంలో 26 శాతం వృద్ధిని నమోదు చేసింది. ఈ సంస్థ షేర్లు 2025 అక్టోబర్ 17న రూ.57.95 వద్ద 52 వారాల గరిష్ఠ స్థాయిని, అలాగే 2026 మార్చి 16న రూ.22.25 వద్ద 52 వారాల కనిష్ఠ స్థాయిని తాకింది. డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

# మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టాలనుకుంటున్నారా..!




కొత్త మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టాలనుకుంటున్నారా.. అయితే మీరు కొన్ని విషయాలు తెలుసుకోవాల్సిందే. మొదటిసారి పెట్టుబడి పెట్టే వారికి సరైన పథకాన్ని ఎంచుకోవడం కష్టంగా ఉంటుంది. లార్జ్-క్యాప్, ఫ్లెక్సీ-క్యాప్, మిడ్-క్యాప్, స్మాల్-క్యాప్, హైబ్రిడ్, డెట్ కేటగిరీలలో వందలాది మ్యూచువల్ ఫండ్ పథకాలు ఉన్నాయి. వీటిలో ఎందులో పెట్టుబడి పెట్టాలో అర్థం కాదు. ఒక్కో ఫండ్ కు ఒక్కో రిస్క్ ఉంటుంది. రిస్క్ ఉండొద్దని అనుకున్న వారు డెట్ ఫండ్లలో పెట్టుబడి పెట్టడం మంచిదని నిపుణులు చెబుతున్నారు. రిస్క్ తీసుకునే వారు ఈక్విటీ మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టొచ్చని సూచిస్తున్నారు. మొదటగా తక్కువ రిస్క్ ఉండే ఫండ్లలో పెట్టుబడి పెట్టడం మంచిదని వివరిస్తున్నారు. ఇండెక్స్, లార్జ్ క్యాప్ ఫండ్లలో రిస్క్ కాస్త తక్కువగా ఉంటుందని చెబుతున్నారు. కొత్త పెట్టుబడిదారులు కేవలం ఇటీవల అత్యధిక రాబడిని ఇచ్చిందనే కారణంతో ఒక ఫండ్‌ను ఎంచుకునే సాధారణ షార్ట్‌కట్ వైపు మొగ్గు చూపే అవకాశం ఉంది. కానీ కేవలం గత పనితీరు మాత్రమే ఒక ఫండ్ వారి ఆర్థిక లక్ష్యానికి సరిపోతుందో లేదో తెలుసుకోవాలి. మొదటిసారి పెట్టుబడి పెట్టే వారు ముందు మూడు అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి. మొదటిది ఆర్థిక లక్ష్యం. దానిని సాధించడానికి అందుబాటులో ఉన్న సమయం. పెట్టుబడిదారులను ముంచేసిన మ్యూచువల్ ఫండ్లు ఇవే..! రెండోది పోర్ట్‌ఫోలియోలో తగ్గుదలను తట్టుకునే పెట్టుబడిదారుడి సామర్థ్యం. పెట్టుబడిదారులు తాము ఎంతవరకు తట్టుకోగలమని చెప్పుకుంటున్నారో దానిని కాకుండా, క్లిష్టమైన మార్కెట్ దశలో వారి పోర్ట్‌ఫోలియో 20-25% తగ్గితే వాస్తవానికి ఎలా స్పందిస్తారో అంచనా వేయాలి. ఒక ఫండ్ చారిత్రక రాబడులు ఆకర్షణీయంగా కనిపించినప్పటికీ మొదటి పెద్ద దిద్దుబాటు సమయంలోనే పెట్టుబడిదారుడు దాని నుంచి నిష్క్రమించే అవకాశం ఉన్న ఫండ్ వారికి సరైనది కాకపోవచ్చని నిపుణులు చెబుతున్నారు. మూడోది ఫండ్ పనితీరు, వ్యయంతో సహా ఆ ఫండ్ గురించే ఆలోచించాలి. పెట్టుబడిదారుడు తమ లక్ష్యాన్ని, రిస్క్ తట్టుకునే సామర్థ్యాన్ని నిర్ధారించుకున్న తర్వాత మాత్రమే ఈ అంశాలను పరిగణించాలని చెబుతున్నారు. ఒకటి లేదా రెండు సంవత్సరాలలో అవసరమయ్యే డబ్బు కోసం డెట్ ఫండ్‌లు సరిపోతాయని వివరిస్తున్నారు. అయితే రెండు నుంచి మూడు సంవత్సరాల కోసం హైబ్రిడ్ ఫండ్‌లు సముచితంగా ఉండవచ్చు. ఐదు సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ కాలపరిమితి ఉన్న లక్ష్యాలకు ఈక్విటీ ఫండ్‌లు బాగా సరిపోతాయని వివరిస్తున్నారు. ఈక్విటీలో కొత్త పెట్టుబడిదారులకు లార్జ్-క్యాప్, ఫ్లెక్సీ-క్యాప్ ఫండ్లలో ఎక్కువగా పెట్టుబడి పెట్టి.. మిడ్-క్యాప్, స్మాల్-క్యాప్ ఫండ్లలో తక్కువ పెట్టుబడి పెడితే మంచిదని సూచిస్తున్నారు. డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

# పేటీఎంకు షాక్.. షెడ్యూల్డ్ బ్యాంకుల జాబితా నుంచి తొలగింపు..!




పేటీఎంకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా షాక్ ఇచ్చింది. పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ బ్యాంకింగ్ లైసెన్సును రద్దు చేసిన నేపథ్యంలో అక్టోబర్ 7న ఆ బ్యాంక్‌ను గుర్తింపు పొందిన షెడ్యూల్డ్ బ్యాంకుల జాబితా నుంచి అధికారికంగా తొలగించింది. నిబంధనలను పాటించనందుకు ఈ ఏడాది ఏప్రిల్‌లో కేంద్ర బ్యాంక్ పీపీబీఎల్ బ్యాంకింగ్ లైసెన్సును రద్దు చేసిన సంగతి తెలిసిందే. ఆ బ్యాంక్ వ్యవహారాలు దాని డిపాజిటర్ల ప్రయోజనాలకు హానికరమైన రీతిలో నిర్వహించిన నేపథ్యంలో పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ లిమిటెడ్ ను మూసివేయాలని ఢిల్లీ హైకోర్టు కూడా ఆదేశించింది. ఈ నేపథ్యంలో ఆర్బీఐ చర్యలు చేపట్టింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చట్టం, 1934లోని రెండవ షెడ్యూల్ నుంచి పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ లిమిటెడ్‌ను మినహాయించినట్లు ఆర్బీఐ బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ విషయమై జూలై 31న ఒక నోటిఫికేషన్ జారీ చేయగా, సెప్టెంబర్‌లో అది గెజిట్ ఆఫ్ ఇండియాలో ప్రచురించారు. విజయ్ శేఖర్ శర్మ ప్రమోట్ చేసిన ఫిన్‌టెక్ సంస్థ పేటీఎం అనుబంధ సంస్థ అయిన పీపీబీఎల్ గతంలో పలుమార్లు పలు విమర్శలు ఎదుర్కొంది. మార్చి 2022లో కొత్త కస్టమర్లను చేర్చుకోకుండా కేంద్ర బ్యాంకు దానిపై నిషేధం విధించింది. లైసెన్స్‌ను రద్దు చేస్తూ బ్యాంకు వ్యవహారాలు దాని స్వంత ప్రయోజనాలకు, అలాగే దాని డిపాజిటర్ల ప్రయోజనాలకు హానికరమైన రీతిలో నిర్వహించబడుతున్నాయని ఆర్‌బీఐ పేర్కొంది. పై ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా కీలక ప్రకటన.. రూ. 2 వేలు దాటితే ఛార్జీలపై స్పష్టత.. బ్యాంకు ఐటీ వ్యవస్థపై సమగ్ర సిస్టమ్ ఆడిట్ నిర్వహించడానికి ఒక ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ) ఆడిట్ సంస్థను నియమించాలని కూడా ఆదేశించింది. తదనంతరం 2024 జనవరి 31న, 2024 ఫిబ్రవరి 16 అప్పటికే ఉన్న కస్టమర్ ఖాతాలు, ప్రీపెయిడ్ సాధనాలు, వాలెట్‌లకు ఎలాంటి తదుపరి డిపాజిట్లు / క్రెడిట్‌లు / టాప్-అప్‌లను తీసుకోకూడదని ఆర్బీఐ స్పష్ట చేసింది. బ్యాంక్ కార్యకలాపాలు నిలిపివేసినా లేదా మూసివేసినా, తన డిపాజిట్ బాధ్యతలన్నింటినీ తిరిగి చెల్లించడానికి సరిపడా నగదు లభ్యత బ్యాంకు వద్ద ఉందని ఆర్బీఐ తెలిపింది. అలాగే వినియోగదారులు గతంలోలాగే రీఛార్జ్‌లు, చెల్లింపుల కోసం యాప్‌ను ఉపయోగించుకోవచ్చని తెలిపింది. చర్య నేపథ్యంలో, $97 తన కంపెనీ నివేదికలో ఒక ప్రకటన విడుదల చేసింది. ఇబ్బందుల్లో ఉన్న లో తన పెట్టుబడి విలువను 2024 మార్చి 31 నాటికే తగ్గించి చూపినందున, ఆ సంస్థతో తనకు ఎటువంటి ఆర్థిక సంబంధిత ముప్పు లేదని పేర్కొంది. తన అనుబంధ సంస్థ అయిన నియంత్రణ చర్యలు తీసుకున్నప్పటికీ, కార్డ్ మెషీన్లు, వంటి కీలక సేవలు ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగుతాయని కంపెనీ తెలిపింది. డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

## హాకీ టోర్నీ నుంచి పాకిస్థాన్ ఔట్.. బరిలోకి బంగ్లాదేశ్

**2026 ఆసియన్ హాకీ ఛాంపియన్స్ ట్రోఫీ నుంచి పాకిస్థాన్ ఔట్**

**భద్రతా కారణాలతో టోర్నీలో పాల్గొనలేమని ప్రకటించిన పాక్**

**పాకిస్థాన్ స్థానంలో బరిలోకి దిగనున్న బంగ్లాదేశ్**

**తటస్థ వేదిక అభ్యర్థనను తోసిపుచ్చిన హాకీ ఇండియా**

**అక్టోబర్ 27 నుంచి జలంధర్, మొహాలీ వేదికగా పోటీలు**



భారత్ ఆతిథ్యమివ్వనున్న 2026 ఆసియన్ హాకీ ఛాంపియన్స్ ట్రోఫీలో అనూహ్య మార్పు చోటుచేసుకుంది. ఇరు దేశాల మధ్య నెలకొన్న రాజకీయ ఉద్రిక్తతలు, భద్రతా కారణాలను చూపుతూ ఈ ప్రతిష్ఠాత్మక టోర్నమెంట్ నుంచి పాకిస్థాన్ హాకీ జట్టు వైదొలగింది. దీంతో, రిజర్వ్ జట్టుగా ఉన్న బంగ్లాదేశ్‌కు ఆసియన్ హాకీ ఫెడరేషన్ (ఏహెచ్‌ఎఫ్) టోర్నీలో పాల్గొనేందుకు అవకాశం కల్పించింది.ఈ టోర్నమెంట్‌ను అక్టోబర్ 27 నుంచి నవంబర్ 5 వరకు పంజాబ్‌లోని జలంధర్, మొహాలీ నగరాల్లో నిర్వహించనున్నారు. అయితే, తమ ఆటగాళ్ల భద్రతపై ఆందోళన వ్యక్తం చేసిన పాకిస్థాన్ హాకీ ఫెడరేషన్ (పీహెచ్‌ఎఫ్), తమ మ్యాచ్‌లను ఏదైనా తటస్థ వేదికకు మార్చాలని ఏహెచ్‌ఎఫ్‌ను కోరింది. ఈ అభ్యర్థనను హాకీ ఇండియా నిర్ద్వంద్వంగా తిరస్కరించింది. షెడ్యూల్ ప్రకారమే టోర్నీ జరుగుతుందని స్పష్టం చేయడంతో పాక్ ఈ పోటీల నుంచి తప్పుకుంటున్నట్లు అధికారికంగా ప్రకటించింది."మా ఆటగాళ్లు, అధికారుల భద్రత, గౌరవానికే ప్రథమ ప్రాధాన్యం ఇస్తాం" అని పీహెచ్‌ఎఫ్ అధ్యక్షుడు మొహ్యుద్దీన్ అహ్మద్ వానీ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. పాకిస్థాన్ వైదొలగడంతో ఏహెచ్‌ఎఫ్ ఆహ్వానం మేరకు బంగ్లాదేశ్ ఈ టోర్నీలో పాల్గొనేందుకు అంగీకరించింది. దీంతో ఆతిథ్య భారత్‌తో పాటు జపాన్, చైనా, మలేషియా, దక్షిణ కొరియా, బంగ్లాదేశ్ జట్లు టైటిల్ కోసం పోటీపడనున్నాయి.డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగుతున్న భారత్ ఇప్పటివరకు నాలుగుసార్లు ఈ టైటిల్‌ను గెలుచుకుంది. 2018లో భారత్, పాకిస్థాన్ జాయింట్ విన్నర్స్‌గా నిలవడం గమనార్హం. ఇటీవలి కాలంలో భారత్‌లో జరిగే ఆసియా కప్, జూనియర్ వరల్డ్ కప్ వంటి టోర్నీలకు కూడా పాక్ జట్టు దూరంగా ఉంది. త్వరలోనే సవరించిన టోర్నమెంట్ డ్రాను ప్రకటించే అవకాశం ఉంది.

## కోహ్లీ ఇప్పుడు మరింత ప్రమాదకారి.. ఏబీ డివిలియర్స్

**2016 నాటి ఫామ్ కన్నా కోహ్లీ ప్రస్తుత ఫామే మెరుగన్న ఏబీడీ**

**ఇప్పుడు మరింత స్వేచ్ఛగా, రిలాక్స్‌డ్‌గా ఆడుతున్నాడని వెల్లడి**

**వెస్టిండీస్‌పై వన్డేల్లో 55వ సెంచరీ సాధించిన విరాట్**

**2025 ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత ఆటలో దూకుడు పెంచిన కోహ్లీ**

**తదుపరి ప్రపంచకప్ తన చివరిదని ఇప్పటికే ప్రకటించిన స్టార్ బ్యాటర్**




టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ప్రస్తుత ఫామ్‌పై దక్షిణాఫ్రికా దిగ్గజం, అతడి ఆప్తమిత్రుడు ఏబీ డివిలియర్స్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 2016లో ఐపీఎల్‌తో పాటు అంతర్జాతీయ క్రికెట్‌లో కోహ్లీ కనబరిచిన అద్భుతమైన ఫామ్ కంటే ఇప్పుడు ఇంకా మెరుగ్గా ఆడుతున్నాడని అభిప్రాయపడ్డాడు. ప్రస్తుతం కోహ్లీ ఎంతో స్వేచ్ఛగా, రిలాక్స్‌డ్‌గా బ్యాటింగ్ చేస్తున్నాడని, అదే అతడి అసలైన బలమని పేర్కొన్నాడు."ఇది 2016 కంటే మెరుగైన వెర్షన్ అని నేను కచ్చితంగా భావిస్తున్నాను. ఎందుకంటే అతడు చాలా రిలాక్స్‌డ్‌గా ఉన్నాడు. మైదానంలో స్వేచ్ఛగా ఉన్నట్టు కనిపిస్తున్నాడు. ఈ మార్పు 2025 ఛాంపియన్స్ ట్రోఫీ నుంచే కనిపించింది. మధ్యలో కొన్నాళ్లు పాత అలవాట్లకు వెళ్లినా, ఇప్పుడు వాటిని పూర్తిగా వదిలేశాడు" అని వివరించాడు. "కోహ్లీలో ప్రజలకు తెలియని మరో కోణం ఉందని నేను ఎప్పుడూ చెబుతుంటాను. ఇప్పుడు ఆ కోణం మరింతగా బయటకు వస్తోంది. అతడు ఇతరులపై ఎక్కువ దృష్టి పెడుతున్నాడు" అని ఏబీడీ పేర్కొన్నాడు. డివిలియర్స్ ప్రశంసలకు తగ్గట్టుగానే కోహ్లీ ఇటీవలి ప్రదర్శనలు ఉన్నాయి. ఇటీవల వెస్టిండీస్‌తో జరిగిన మ్యాచ్‌లో విరాట్ తన 55వ వన్డే సెంచరీని పూర్తి చేసుకున్నాడు. 2023 వన్డే ప్రపంచకప్ తర్వాత 25 ఇన్నింగ్స్‌లలో 50.44 సగటుతో 1261 పరుగులు చేశాడు. ఇందులో ఐదు సెంచరీలు, ఏడు అర్ధసెంచరీలు ఉన్నాయి. ముఖ్యంగా 2025 ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత అతడి ఆటలో దూకుడు పెరిగింది, సిక్స్‌లు ఎక్కువగా కొడుతున్నాడు.తదుపరి ప్రపంచకప్ తన చివరిదని కోహ్లీ ఇటీవల ప్రకటించడం తెలిసిందే. టెస్టులు, టీ20 ఫార్మాట్‌ల నుంచి రిటైరై, కేవలం వన్డేలు, ఐపీఎల్‌పైనే దృష్టి సారించిన తర్వాత కోహ్లీ ఈ కొత్త అవతారంలో కనిపిస్తున్నాడు.

## కుర్రాళ్లు భయపడడంలేదు.. కుమ్మేస్తున్నారు: గేల్




ఆధునిక క్రికెట్‌లో యువ బ్యాటర్లు ప్రదర్శిస్తున్న నిర్భయమైన, దూకుడైన ఆటతీరును వెస్టిండీస్ దిగ్గజ క్రికెటర్ క్రిస్ గేల్ ప్రశంసించాడు. కొత్త తరం క్రికెటర్లు ఎలాంటి జంకు లేకుండా మొదటి బంతి నుంచే దాడికి దిగడం వల్లే ఆటలో స్కోరింగ్ రేటు, పవర్ హిట్టింగ్ గణనీయంగా పెరిగాయని ఈ 'యూనివర్స్ బాస్' అభిప్రాయపడ్డాడు. ఈ మార్పు క్రికెట్‌కు సానుకూలమైన పరిణామమని పేర్కొన్నాడు.షార్జా క్రికెట్ స్టేడియంలో జరుగుతున్న వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ (ఔజూ) సందర్భంగా గేల్ మీడియాతో మాట్లాడాడు. "బౌలర్లు కాకుండా బ్యాటర్లు రికార్డులు బద్దలు కొడుతుండడం నాకు సంతోషంగా ఉంది. దీనికి కారణం, యువతరం ఇప్పుడు భయం లేని క్రికెట్ ఆడుతోంది. మొదటి బంతి నుంచే దాడి చేస్తున్నారు. ఎలాంటి భయం లేకుండా స్వేచ్ఛగా ఆడుతున్నారు. ఆట మారింది, ఆటగాళ్లు మారారు. పరుగులు చేయడానికి బ్యాటర్లు ఆకలితో ఉన్నారు. వారి నిర్భయమైన ఆటతీరు క్రికెట్‌కు ఎంతో మేలు చేస్తుంది" అని గేల్ వివరించాడు.ఇదే అంశంపై వెస్టిండీస్ మాజీ ఆల్‌రౌండర్ డ్వేన్ బ్రావో బౌలర్ల కోణంలో స్పందించాడు. బ్యాటర్ల దూకుడు ఆటకు అద్భుతంగా మేలు చేస్తున్నప్పటికీ, బౌలర్లు ఈ కొత్త శకానికి అనుగుణంగా తమను తాము మార్చుకోవాల్సిన అవసరం ఉందని నొక్కిచెప్పాడు. "ప్రపంచవ్యాప్తంగా బ్యాటింగ్ తీరు చూస్తుంటే, ఇప్పటి ఆటలో నేను లేనందుకు సంతోషంగా ఉంది. బ్యాటర్ల నైపుణ్యాలు విపరీతంగా పెరిగాయి. ఈ మార్పులకు అనుగుణంగా బౌలర్లు కూడా తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలి, కొత్త ఆవిష్కరణలు చేయాలి" అని బ్రావో అన్నాడు. భవిష్యత్తులో వన్డేల్లో 400, 500 పరుగుల స్కోర్లు కూడా ఆశ్చర్యం కలిగించవని జోస్యం చెప్పాడు.వెస్టిండీస్ ఛాంపియన్స్ జట్టు యజమాని అజయ్ సేథి మాట్లాడుతూ.. ఒకప్పుడు గేల్, బ్రావో వంటి విండీస్ స్టార్లు దూకుడైన బ్యాటింగ్‌ను ఒక సంచలనంగా ప్రారంభిస్తే, అది ఇప్పుడు ప్రపంచవ్యాప్త ట్రెండ్‌గా మారిందని పేర్కొన్నారు. "వెస్టిండీస్ ప్రారంభించిన ఈ దూకుడైన బ్యాటింగ్ ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా అనుసరిస్తున్నారు. విండీస్ క్రికెట్‌కు పర్యాయపదంగా మారిన నిర్భయమైన విధానం ఇప్పుడు అన్ని దేశాల జట్లలో కనిపిస్తోంది" అని అన్నారు.



# స్పిరిట్‌లో ప్రభాస్ డబుల్ లుక్.. సెకండాఫ్‌లో ఊహించని అవతారం?

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. ఆయన నటిస్తున్న అత్యంత ఆసక్తికరమైన ప్రాజెక్టుల్లో 'స్పిరిట్' ఒకటి. 'అర్జున్ రెడ్డి', 'యానిమల్' చిత్రాలతో తనదైన మేకింగ్ శైలిని చూపించిన దర్శకుడు సందీప్ రెడ్డి వంగా ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. ప్రభాస్, సందీప్ రెడ్డి వంగా తొలిసారి కలిసి పనిచేస్తుండటంతో ఈ చిత్రంపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే 'స్పిరిట్' గురించి వస్తున్న వార్తలు సినిమాపై ఆసక్తిని మరింత పెంచుతున్నాయి. తాజాగా ఈ చిత్రంలో ప్రభాస్ పాత్రకు సంబంధించి ఓ ఆసక్తికరమైన సమాచారం ప్రచారంలోకి వచ్చింది. ఈ సినిమాలో ప్రభాస్ గతంలో ఎన్నడూ కనిపించని విధంగా రెండు భిన్నమైన లుక్స్‌లో కనిపించనున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. ప్రచారంలో ఉన్న సమాచారం ప్రకారం.. 'స్పిరిట్'లో ప్రభాస్ పోలీస్ అధికారి పాత్రలో కనిపించనున్నారు. ఈ పాత్రకు తగ్గట్టుగా ఒక ప్రత్యేకమైన లుక్‌లో ఆయన కనిపిస్తారని తెలుస్తోంది. అయితే సినిమా ద్వితీయార్థంలో ప్రభాస్ మరో భిన్నమైన అవతారంలో కనిపిస్తారనే ప్రచారం ఇప్పుడు ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ రెండు లుక్స్ మధ్య వ్యత్యాసం ఎలా ఉండబోతోంది? కథలో వచ్చే మలుపులకు ప్రభాస్ పాత్ర ఎలా అనుసంధానమై ఉంటుంది? అనే విషయాలపై అభిమానులు చర్చించుకుంటున్నారు. అయితే ఈ వివరాలపై చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. 'స్పిరిట్'లో మాఫియా నేపథ్యానికి కూడా ప్రాధాన్యత ఉండనున్నట్లు కథనాలు వెలువడుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభాస్ పాత్రలో వచ్చే మార్పులు కథను ఏ మలుపు తిప్పుతాయన్నది ఆసక్తికరంగా మారింది. పోలీస్ అధికారిగా ఆయన కనిపించే విధానం ఒకవైపు ఉంటే, ద్వితీయార్థంలో మరో కోణంలో కనిపించడం సినిమాకు కీలక ఆకర్షణగా నిలవవచ్చని అభిమానులు భావిస్తున్నారు. అయితే కథ, పాత్రల స్వరూపం, ప్రభాస్ లుక్స్‌కు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా అధికారికంగా వెల్లడికాలేదు. ప్రస్తుతం ప్రచారంలో ఉన్న సమాచారం నిజమైతే.. ప్రభాస్‌ను సరికొత్తగా చూపించేందుకు సందీప్ రెడ్డి వంగా ప్రత్యేకంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు భావించవచ్చు. ప్రభాస్‌కు ఉన్న పాన్ ఇండియా క్రేజ్, సందీప్ రెడ్డి వంగా సినిమాల్లో కనిపించే తీవ్రత, విభిన్నమైన పాత్రల రూపకల్పన ఈ ప్రాజెక్టుపై అంచనాలను పెంచుతున్నాయి. దర్శకుడి గత చిత్రాలు ప్రేక్షకుల్లో సృష్టించిన ప్రభావం నేపథ్యంలో 'స్పిరిట్' ఎలా ఉండబోతోందనే ఆసక్తి నెలకొంది.




# దండోరా దర్శకుడితో నితిన్ 'అలియాస్ రుక్మిణి'.. విడుదల తేదీపై కీలక అప్‌డేట్!

టాలీవుడ్ నేచురల్ స్టార్ నాని వరుస సినిమాలతో దూసుకుపోతున్నారు. ఒకవైపు హీరోగా 'ది ప్యారడైజ్' చిత్రంతో బ్లాక్ బస్టర్ అందుకొని మరోవైపు నిర్మాతగా వైవిధ్యమైన ప్రాజెక్ట్‌లను ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్నారు. ఈ క్రమంలోనే యంగ్ హీరో నితిన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా రొమాంటిక్ డ్రామా 'అలియాస్ రుక్మిణి' చిత్రానికి ఆయన నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. 'దండోరా' చిత్రంతో దర్శకుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న మురళి కాంత్ దేవోత్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండటంతో, టాలీవుడ్ వర్గాల్లో ఈ ప్రాజెక్ట్‌పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇదిలా ఉంటే, ఈ రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌కు సంబంధించి చిత్ర యూనిట్ తాజాగా ఓ క్రేజీ అప్‌డేట్‌తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సినిమా విడుదలకు సంబంధించిన ముఖ్యమైన అప్‌డేట్‌ను రేపు ఉదయం సరిగ్గా 10:08 గంటలకు అధికారికంగా ప్రకటించనున్నట్లు మేకర్స్ సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. ఇప్పటికే విడుదలైన ఈ చిత్రపు గ్లింప్స్ సినిమాపై మంచి బజ్‌ను క్రియేట్ చేయగా, ఇప్పుడు రాబోయే రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్ కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మరోవైపు, ఈ చిత్రంలో నితిన్ సరసన నటిస్తున్న హీరోయిన్ ఎవరనే దానిపై ఇంకా స్పష్టత రాలేదు. త్వరలోనే దీనిపై కూడా చిత్ర బృందం నుంచి క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమాకు టాలెంటెడ్ మ్యూజిక్ డైరెక్టర్ విజయ్ బుల్గానిన్ సంగీతం అందిస్తున్నారు. 'యూనిసానిమస్ ప్రొడక్షన్స్' పతాకంపై అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మితమవుతున్న ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఎలాంటి సంచలనాలు సృష్టిస్తుందో వేచి చూడాలి.



# గ్లామర్‌కే పరిమితం కావాలనుకోవడం లేదు.. ఇకపై అలాంటి పాత్రలే చేస్తా

బాలీవుడ్‌లో తన గ్లామర్‌తో పాటు నటనతోనూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న అందాల భామ దిశా పటాని ఇప్పుడు తన కెరీర్ విషయంలో కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు ఎక్కువగా గ్లామర్‌కు ప్రాధాన్యం ఉన్న పాత్రల్లో కనిపించిన ఈ ముద్దుగుమ్మ.. ఇకపై వైవిధ్యమైన, బలమైన పాత్రలతో ప్రేక్షకులను అలరించాలని కోరుకుంటోంది. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన సినీ ప్రయాణం, ఇప్పటివరకు నేర్చుకున్న విషయాలు, భవిష్యత్తులో ఎలాంటి పాత్రలు చేయాలనుకుంటోందనే అంశాలపై దిశా ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. దిశా పటాని తొలిసారిగా 'ఎంఎస్ ధోనీ: ది అన్‌టోల్డ్ స్టోరీ' సినిమాతో ప్రేక్షకులకు పరిచయమైంది. భారత క్రికెట్ దిగ్గజం మహేంద్ర సింగ్ ధోనీ జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన ఈ చిత్రంలో ఆమె నటనకు మంచి గుర్తింపు లభించింది. ఆ సినిమా విడుదలై పదేళ్లు పూర్తవుతున్న సందర్భంగా తన ప్రయాణాన్ని గుర్తు చేసుకుంది. ఈ పదేళ్లలో నటిగా ఎన్నో విషయాలు నేర్చుకున్నానని దిశా తెలిపింది. విభిన్నమైన అనుభవాలు తనను మరింత పరిణతి చెందిన నటిగా తీర్చిదిద్దాయని చెప్పింది. ఇప్పటివరకు తాను ఎక్కువగా గ్లామర్‌కు ప్రాధాన్యమున్న సినిమాల్లో నటించినప్పటికీ, ఇకపై తన కెరీర్‌లో కొత్త ప్రయోగాలు చేయాలనుకుంటున్నట్లు వెల్లడించింది. సినిమా పరిశ్రమలో గ్లామర్‌తో గుర్తింపు తెచ్చుకోవడం ఒక ఎత్తయితే, నటిగా విభిన్నమైన పాత్రలతో ప్రేక్షకుల మనసుల్లో స్థానం సంపాదించడం మరో ఎత్తు. ఈ విషయాన్ని దిశా పటాని కూడా గుర్తించినట్లు ఆమె వ్యాఖ్యలను బట్టి అర్థమవుతోంది. ఇకపై ఒకే తరహా పాత్రలకు పరిమితం కాకుండా, తనలోని నటనా ప్రతిభను బయటపెట్టే అవకాశాల కోసం ఎదురుచూస్తున్నట్లు చెప్పింది. కేవలం తెరపై అందంగా కనిపించడమే కాకుండా, కథలో కీలక పాత్ర పోషించే క్యారెక్టర్లు చేయాలని ఉందని దిశా తెలిపింది. ప్రేక్షకులు తన పాత్రతో భావోద్వేగపరంగా అనుసంధానమయ్యేలా ఉండాలని, కథను ముందుకు తీసుకెళ్లడంలో ఆ పాత్రకు ప్రాధాన్యం ఉండాలని కోరుకుంటున్నట్లు వెల్లడించింది. ప్రస్తుతం దిశా పటాని 'హోలీగార్డ్స్ సాగా: ది పోర్టల్ ఆఫ్ ఫోర్స్' అనే హాలీవుడ్ చిత్రంలో నటిస్తున్నట్లు సమాచారం. భారతీయ సినిమాలతో పాటు అంతర్జాతీయ ప్రాజెక్టుల్లోనూ అవకాశాలను అందిపుచ్చుకుంటున్న ఆమెకు ఈ చిత్రం కెరీర్‌లో మరో కీలక అడుగు కానుంది.



# 'పని కట్టుకుని మరి చేస్తున్నారు.. ఎందుకు ఇలాంటి పనులు'

టాలీవుడ్ హీరో విజయ్ దేవరకొండ సంచలన కామెంట్స్ చేశారు. సోషల్ మీడియాలో తనపై, భార్య రష్మికపై వస్తున్న ట్రోల్స్, నెగిటివిటీపై సీరియస్‌గా స్పందించారు. రణబాలి ట్రైలర్ ఈవెంట్‌కు హాజరైన విజయ్.. విమర్శలపై స్ట్రాంగ్ కౌంటరిచ్చారు. నా సెల్ఫ్ కాన్ఫిడెన్స్ వాళ్లకు బలుపులా అనిపిస్తే నేను తగ్గాలా? ఎవరికోసం నేను మారబోనంటూ వ్యాఖ్యానించారు. సోషల్ మీడియాలో వచ్చే ట్రోల్స్‌లో 90 శాతం కావాలని ఒక గ్రూప్ క్రియేట్ చేస్తున్నవేనని విజయ్ దేవరకొండ ఆరోపించారు. ఒక 50 మంది కూర్చుని ఒక్కొక్కరు 20 నుంచి 1000 అకౌంట్స్ క్రియేట్ చేసి కావాలని నెగిటివిటీని సృష్టిస్తున్నారని విజయ్ విమర్శించారు. రణబాలి సినిమా ట్రైలర్ రాకముందే ఇది బ్రిటీశ్ సినిమా అంటూ కొన్ని వర్గాలు కావాలని వ్యతిరేక ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. ఎవరినైనా కలవకుండానే, వ్యక్తిగతంగా తెలియకుండానే ఇలా బలమైన అభిప్రాయాలను క్రియేట్ చేయడం వెనుక ఒక పెద్ద మెషినరీ పనిచేస్తోందని సంచలన ఆరోపణలు చేశారు. తెలుగు సినిమా అయిన రణబాలి కాకుండా మనం జైలర్-2కు పోదాం అని సడెన్‌గా 50 అకౌంట్స్ నుంచి ఒకే రీల్ షేర్ అవుతుందన్నారు. అందరూ ఒకే అభిప్రాయాన్ని రీల్‌గా షేర్ చేస్తున్నారంటే ఎవరో కూర్చొని డబ్బులు పెట్టి మరీ చేయిస్తున్నారని అర్థం.. వ్యవస్థ అలా తయారైంది. దీన్ని మనం ఆపలేమన్నారు. విజయ్ దేవరకొండ మాట్లాడుతూ..' ఇప్పుడు డబ్బులు ఇచ్చి చేయిస్తున్న వాడు రేపు ఏఐతో కూడా అదే పని చేయిస్తారు. అప్పుడు ఈ పనిచేసే వాళ్లు ఏం చేస్తారు? సినిమాను ప్రచారం చేయడానికి నేను సపోర్ట్ చేస్తా. ఎవరో ఒకరు బాగుపడతారు. అదే టూల్‌ను ఒకరిని కిందకు లాగడానికి ఉపయోగిస్తే ఎందుకురా ఈ పనులు అనిపిస్తుంది. ఇలా ఇండస్ట్రీలో ఏం జరుగుతుందో తెలుసుకోవడానికి నాకు ఏడేళ్లు పట్టింది. నేను ఖాళీ చేతులతో వచ్చి, నాకు నచ్చిన సినిమాలు చేసుకుంటూ వచ్చా. ఏడేళ్ల నుంచి అర్థం కాలేదు. గత ఏడాది ఈ విషయంలో క్లారిటీ వచ్చింది. నాకు ఏం జరుగుతుందో అర్థమైంది' అనిఅన్నారు.

PUBLISHED AND OWNER BY LINGALA NARENDER Published at 10-1-1-/A, THRIMURTHY COLONY,PRIYADARSHINI PARK BESIDE,SAROOR NAGAR,RANGAREDDY District TELANGANA - 500035. Printed at SMILYSONLINE 6-7-48,VANASTHALIPURAM SHOPPING COMPLEX, RANGAREDDY District,TELANGANA - 500070. EDITOR LINGALA NARENDER RNI NO. : TGTEL/25/A0357 ,CELL : 9010880040